# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

మంగళవారం, 10 సెప్టెంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## డీఎస్సీ 'కీ'పై అభ్యంతరాల వెల్లువ

**హైదరాబాద్:** డీఎస్సీ తుది 'కీ'పై పలు జిల్లాల అభ్యర్థుల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తాయి. వందల మంది అభ్యర్థులు పాఠ్యపుస్తకాలు, తెలుగు అకాడమీ పుస్తకాలను తీసుకుని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు, రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎస్సీఈఆర్టీ) కార్యాలయానికి సోమవారం ఉదయమే తరలివచ్చారు. మొత్తం 2.45 లక్షల మంది 11,062 ఉపాధ్యాయ పోస్టుల కోసం పోటీపడ్డారు. ఈ నెల 6వ తేదీ రాత్రి డీఎస్సీ తుది 'కీ'ని విద్యాశాఖ వెల్లడించింది. ప్రాథమిక, తుది 'కీ'ల మధ్య 109 ప్రశ్నల జవాబులను మార్చింది. మరో 59 ప్రశ్నలకు అర మార్కు చొప్పున కలిపింది. తుది 'కీ'ని వెల్లడించిన తర్వాత రెండు రోజులు సెలవులు కావడంతో సోమవారం సంగారెడ్డి, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ తదితర జిల్లాల నుంచి ఎక్కువ మంది అభ్యర్థులు విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయానికి వచ్చారు. ప్రాథమిక 'కీ'లో సరిగ్గా ఉన్న సమాధానాలను తుది 'కీ'లో మార్చారని పలువురు అభ్యర్థులు చెబుతున్నారు. విద్యాశాఖ ముద్రించిన పాఠ్యపుస్తకాల్లోని జవాబులను తాము గుర్తించినా తుది 'కీ'లో వాటిని తప్పుగా చూపారని పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకుడు కె.లింగయ్య, ఎస్సీఈఆర్టీలో టెట్ ప్రత్యేకాధికారి రేవతీరెడ్డికి విన్నవించారు.



## ఏపీ, టీజీ మాజీ ఎమ్మెల్యేలకు
# హైడ్రా టెన్షన్...!!

**వాయిస్ టుడే, హైదరాబాద్: అమీన్‌పూర్ సరస్సుపై మాజీ ఎమ్మెల్యే నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. ఎవరు అక్రమ కట్టడాలు కట్టిన కూల్చడమే మా పని అన్నట్టు ఉంది హైడ్రా వ్యవహారం.. విషయానికి వస్తే...**

ఏపీ మాజీ ఎమ్మెల్యేపై క్రిమినల్ కేసు నమోదైంది, సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పెద్ద చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టిఎల్) పరిధిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్ఆ-ర్‌సిపి) నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అక్రమ నిర్మాణాలను సెప్టెంబర్ 08 ఆదివారం హైడ్రా ఏజెన్సీ కూల్చివేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని మాజీ ఎమ్మెల్యే రాంభూపాల్‌రెడ్డి, ఆయన భాగస్వామి రమేష్‌లు అమీన్‌పూర్ సరస్సు సమీపంలోని ముఖ్యమైన ప్రాంతాలను ఆక్రమించారని ఆరోపించారు. రాజకీయ నాయకుడు సరస్సు యొక్క ఖీూ పరిమితుల్లోని రెండు నీటి వన-రుల మధ్య ఉన్న భూమిపై యాజమాన్యాన్ని క్లెయిమ్ చేశాడు మరియు కాంక్రీట్ మరియు మెటల్ షీట్లను ఉపయోగించి కాంపౌండ్ గోడలను నిర్మించాడు. అందువలన ఏపీ మాజీ ఎమ్మెల్యేపై క్రిమినల్ కేసు నమోదైంది. స్థానికులు మరియు పర్యావరణ కార్యకలా-పాలు దాఖలు చేసిన ఫిర్యాదులను అనుస-రించి, హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (HYDRA) కమీషనర్ ూూం రంగనాథ్ ప్రాం-తాన్ని పరిశీలించిన వారంలోపే నిర్మాణాలను కూల్చివేసింది.

2017లో పర్యావరణవేత్తలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (NGT)కి 170 ఎకరాల ఖీూ విస్తీ-ర్ణంలో విస్తరించి ఉన్న సరస్సు చుట్టూ ఆక్ర-మణల సమస్యలను పిటిషన్‌గా స్వీకరించారు మరియు దాని విచారణ ప్రక్రియలు కొనసా-గుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం కొనసా-గుతున్న కేసుకు ప్రతిస్పందనగా సరస్సు యొక్క ఖీూ పరిమితులను మరియు దాని బఫర్ జోన్‌ను జీవవైవిధ్య వారసత్వ ప్రదేశంగా ప్రకటించింది.

అయితే, 1991లో హైదరాబాద్ మెట్రోపా-లిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ) ఇచ్చిన నిర్మాణ ఆమోదం, 2015లో జిల్లా కలెక్టర్ జారీ చేసిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్‌ఓసీ)ని పేర్కొంటూ నిర్మాణాలపై ఎలాంటి తప్పులు లేవని రాంభూపాల్ రెడ్డి కొట్టిపారే-శారు. సరస్సు పరిసరాల్లోని 45 ఎకరాలకు పైగా భూమిని స్థానిక నివాసుల నుంచి చట్టబద్ధంగా స్వాధీనం చేసుకున్నారు.

హైడ్రా ద్వారా ఏ గృహాలు కూల్చివేయ-బడవు... ఇంతలో, నగరంలోని సరస్సులను తిరిగి స్వాధీనం చేసుకునే లక్ష్యంతో, దాని కూల్చివేత డ్రైవ్‌లలో భాగంగా నివాసితులు ఆక్రమించిన ఇళ్లను కూల్చివేయబోమని హైడ్రా పౌరులకు హామీ ఇచ్చింది. కాంపౌండ్ వాల్‌లు, షెడ్‌లు, దుకాణాలు మరియు ఇతర వ్యాపారాలు మొదలైన వాటితో సహా కొత్త నిర్మాణాలను కూల్చివేస్తామని హైడ్రా స్పష్టం చేసింది.

హైడ్రా చీఫ్, AV రంగనాథ్ మాట్లాడుతూ, చాలా కాలంగా జరిగే చాలా ఆక్రమణలు, సరస్సులపై నిర్మాణ శిథిలాలను డంపింగ్ చేయడంతో ప్రారంభమవుతాయని, ఆ తర్వాత తాత్కాలిక నిర్మాణాలు మరియు ఆక్రమణకు గురైన భూమిలో వ్యాపారం ప్రారంభమవు-తుందని, తరువాత శాశ్వత భవనాలతో భర్తీ చేయబడుతుందని చెప్పారు. నగరంలోని సరస్సులు వాటి ఉనికి నుండి అదృశ్యమవుతాయి.

# ఫిరాయింపుల కాంగ్రెస్‌కు చెంపదెబ్బ

బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

**వాయిస్ టుడే, హైదరాబాద్: ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని తెలంగాణ హైకోర్టు స్పీకర్‌కు గడువు విధించింది మరిన్ని ఆసక్తికర విషయాలకు వస్తే..**



స్పీకర్‌కు హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పును బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు స్వాగతించారు, కోర్టు తీర్పు "కాంగ్రెస్‌కు చెంపదెబ్బ" అని అభివర్ణించారు... ఇతర పార్టీల్లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకునేందుకు తెలంగాణ స్పీకర్‌కు తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 9వ తేదీ సోమవారం నాడు నాలుగు వారాల గడువు ఇచ్చింది.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ చర్యలు తీసుకోకపోవడంపై బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలు వేసిన మూడు పిటిషన్‌లపై విచారణ సందర్భంగా హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది... బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ బీజేపీ నిర్మల్ ఎమ్మెల్యే ఆలేటి మహేశ్వర్‌రెడ్డి, హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పిటిషన్లు దాఖలు చేశారు.

మహేశ్వర్‌రెడ్డి గతంలో స్పీకర్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చేందుకు ప్రయత్నించగా, ఆయనకు ఎలాంటి గుర్తింపు లభించలేదని ఆరోపించారు.

అలాగే కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు, భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే వెంకటరావు తెల్లం, ఘన్‌పూర్ (ఎస్సీ రిజర్వ్‌డ్) ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ కూన పాండు వివేకానంద పిటిషన్ దాఖలు చేశారు. స్పీకర్‌కు హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పును బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు స్వాగతించారు, కోర్టు తీర్పును "కాంగ్రెస్‌కు చెంపదెబ్బ" అని అభివర్ణించారు.

ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటుకు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని, ఈ తీర్పు కాంగ్రెస్ అప్రజాస్వామిక విధానాలకు పెద్ద ఎదురుదెబ్బ అని, పార్టీ మారిన వారు అనర్హత వేటు నుండి తప్పించుకోలేరని ఇది స్పష్టంగా తెలియజేస్తోందని రావు అన్నారు.. పార్టీ గెలుపుపై విశ్వాసం వ్యక్తం చేస్తూనే ఫిరాయింపు ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు అనివార్యమని ఆయన అన్నారు.

**కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేల జాబితా...**

- అరెకపూడి గాంధీ - శేరిలింగంపల్లి
- బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గద్వాల్
- దానం నాగేందర్ - ఖైరతాబాద్
- గూడెం మహిపాల్ రెడ్డి - పటాన్‌చెరు
- కాలే యాదయ్య - చేవెళ్ళ
- కడియం శ్రీహరి - స్టేషన్ ఘనపూర్
- పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ
- సంజయ్ కుమార్ - జగిత్యాల్
- టి ప్రకాష్ గౌడ్ - రాజేంద్రనగర్
- తెల్లం వెంకట్రావ్ - భద్రాచలం.



# 4 వారాల్లో షెడ్యూలు నిర్ణయించండి



**ఆయా దస్త్రాలను తక్షణమే శాసనసభాపతి ముందుంచండి**

**వాటిని న్యాయస్థానానికి సైతం సమర్పించండి**

**లేదంటే సుమోటోగా తీసుకుని తిరిగి విచారణ చేపడతాం**

**పిటిషన్లపై స్పీకర్ కార్యాలయ కార్యదర్శికి హైకోర్టు ఆదేశం**

*'రాజ్యాంగంలోని అధికరణ 226 ప్రకారం కోర్టు విచక్షణాధికారం విస్తృతం. కోర్టు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితులున్నా కూడా... తొందరపాటు చర్య అని, సాంకేతిక కారణాలని చెబుతూ పిటిషన్‌ను కొట్టివేస్తే న్యాయం చేసినట్లు కాదు. ప్రతి రాజ్యాంగ వ్యవస్థ... ప్రజాస్వామ్యం, రాజ్యాంగ ప్రమాణాలు, నైతికతకు కట్టుబడి ఉండాలి. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడంపై, స్పీకర్ కార్యాలయం నిష్క్రియాపరత్వంపై న్యాయసమీక్ష చేయడానికి కోర్టు ఎంతకాలం వేచి ఉండాలన్నది ఒక ప్రశ్న. దీనిపై సభ గడువు ముగిసే ఐదేళ్లూ వేచి ఉండాలని చెప్పజాలరు. సభ గడువు ముగిసేదాకా స్పీకర్ మౌనంగా ఉన్నా... కోర్టులు చేతులు ముడుచుకునే ఉండాలా? అలా ఉండటం రాజ్యాంగ ఆదేశాలకు, ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం. స్పీకర్‌కున్న రాజ్యాంగ హోదా, స్పీకర్ కార్యాలయ గౌరవ హోదాలను దృష్టిలో ఉంచుకుని షెడ్యూల్ నిర్ణయానికి స్పీకర్ కార్యాలయానికి ఈ కోర్టు ఆదేశాలను జారీ చేస్తోంది"*

*- జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి*

**హైదరాబాద్:** ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల వ్యవహారం కీలక మలుపు తిరిగింది. భారాస నుంచి ఎన్నికై కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్‌లపై నాలుగు వారాల్లో విచారణ షెడ్యూలును రూపొందించడానికి వాటిని తక్షణం స్పీకర్ ముందుంచాలంటూ శాసనసభాపతి కార్యాలయ కార్యదర్శిని సోమవారం హైకోర్టు ఆదేశించింది. ఇరుపక్షాలకు అవకాశమిచ్చి దస్త్రాల సమర్పణ, వినతులు, వాదనలు తదితరాలకు షెడ్యూలు నిర్ణయించి, దాన్ని హైకోర్టు రిజిస్ట్రార్‌కు సమర్పించాలంది. ఒకవేళ అలా చేయని పక్షంలో సుమోటోగా స్పందించి... తిరిగి ఆదేశాలను జారీ చేయాల్సి ఉంటుందని హెచ్చరిస్తూ పిటిషన్‌లపై విచారణను మూసివేసింది. భారాస తరఫున ఎన్నికై కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావులపై అనర్హత వేటు వేయాలంటూ భారాస ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద్‌ల తోపాటు దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ భాజపా శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌లపై సుదీర్ఘ వాదనలు విన్న జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి ఆగస్టు 10న తీర్పు రిజర్వు చేశారు. దానికి సంబంధించిన 51 పేజీల తీర్పును సోమవారం వెలువరించారు. ఈ సందర్భంగా విచారణ - 2వ పేజీలో

# నేతన్నలకూ రూ.30 కోట్ల రుణమాఫీ

**బతుకమ్మ చీరల స్థానంలో ఎస్‌హెచ్‌జీ మహిళలకు ఉచిత చీరల పథకం**

- **సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి**
- **తుమ్మలతో కలిసి ఐఐహెచ్‌టీ ప్రారంభం**
- **సంస్థకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు**

**హైదరాబాద్:** రాష్ట్రంలోని చేనేత కార్మికులకు రూ.30 కోట్ల రుణాలను మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. బతుకమ్మ చీరల స్థానంలో 63 లక్షల మంది స్వయం సహాయక బృందాల(ఎస్‌హెచ్‌జీ) మహిళలకు ఏటా రెండు చొప్పున చేనేత చీరల పంపిణీ పథకాన్ని ప్రారంభిస్తామని.. వీటి ఆర్డర్‌ను చేనేత సంఘాలకే ఇస్తామని చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లోని లలితకళా తోరణంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ(ఐఐహెచ్‌టీ)ని వర్చువల్‌గా



ప్రారంభించారు. ఐఐహెచ్‌టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెడుతున్నట్లు సీఎం వెల్లడించారు. చేనేత సహకార సంఘాలకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తామన్నారు.

**రాజకీయాలకు అతీతంగా ఆదుకుంటున్నాం**

"గత ప్రభుత్వ హయాంలో హంగూఆర్భాటాలు, సినీ తారల తళుకుబెళుకులు తప్ప.. నేతన్నల రాత మారలేదు. వారి జీవితాల్లో ఎలాంటి మార్పులు రాలేదు. ఆత్మహత్యలు ఆగలేదు. పవర్‌లూమ్ రంగానికి ఉపాధి కల్పించే ఉద్దేశంతో గత ప్రభుత్వం నాణ్యత లేని బతుకమ్మ చీరలు పంపిణీ చేసింది. బకాయిలను చెల్లించకుండా ఆలస్యం చేసింది. కానీ, మేం ఆ చీరల బకాయిలు చెల్లించి.. రాజకీయాలకు అతీతంగా సిరిసిల్ల కార్మికులను ఆదుకున్నాం. ఆ పథకం వద్దని అధికారులకు స్పష్టం చేశా. రాష్ట్రంలో 63 లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారు. ఏడాదికి ఒక్కో సభ్యురాలికి రెండు చీరల చొప్పున పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంచి డిజైన్, క్వాలిటీతో ముందుకు రావాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. ఏడాదికి దాదాపు కోటి 30 లక్షల చీరల ఆర్డర్లను నేతన్నలకు ఇవ్వనున్నాం. కొడంగల్ నియోజకవర్గంలోని నేతన్నలతో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి. వారివల్లే నేను

- మిగతా 2వ పేజీలో

# ప్రజా పద్దుల కమిటీ చైర్మన్‌గా అరెకపూడి గాంధీ

**అంచనాల కమిటీ చైర్‌పర్సన్‌గా పద్మావతిరెడ్డి**

**ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ ఛైర్మన్‌గా కె.శంకరయ్య**

**హైదరాబాద్:** తెలంగాణ శాసన సభాపతి పలు కీలక కమిటీలను నియమిస్తూ సోమవారం నిర్ణయం తీసుకున్నారు. ప్రజా పద్దుల కమిటీ ఛైర్మన్‌గా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, అంచనాల కమిటీ ఛైర్‌పర్సన్‌గా కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతిరెడ్డి, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ ఛైర్మన్‌గా షాద్‌నగర్ ఎమ్మెల్యే కె.శంకరయ్యను నియమించారు. సభ్యులుగా పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను నియమిస్తూ అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు బులెటిన్ విడుదల చేశారు.



**ప్రజా పద్దుల కమిటీ:** ఛైర్మన్ అరెకపూడి గాంధీ, సభ్యులు ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్‌రెడ్డి, గంగుల కమలాకర్, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాసరెడ్డి, రామ్‌రావు పవార్, అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా, కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీలు టి.జీవన్‌రెడ్డి, భానుప్రసాద్‌రావు, ఎల్.రమణ, సత్యవతి రాథోడ్

**అంచనాల కమిటీ:** ఛైర్‌పర్సన్ - 2వ పేజీలో

# ఎందుకీ హైడ్రామాలు

**పేదల జోలికొస్తే ఊరుకునే ప్రసక్తే లేదు: బండి సంజయ్**

**కరీంనగర్‌టౌన్:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను దారి మళ్లించేందుకు 'హైడ్రా' పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలాడుతోందని కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. సోమవారం బీజేపీ కరీంనగర్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తాను మొదట హైడ్రాకు సపోర్ట్ చేశానని, పెద్దలు అక్రమంగా కట్టుకున్న భవనాలు, విల్లాలు, ఫాంహౌస్‌లను కూలిస్తే సమర్థించానన్నారు. కానీ



పొట్టకూటి కోసం వ్యాపారం చేసుకునే షాపులు, పేదల ఇళ్లను కూలిస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలవాలంటే అత్యధికంగా పార్టీ సభ్యులుగా చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికే టికెట్లు - 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
మంగళవారం, 10 సెప్టెంబర్, 2024

# ప్రజా పద్దుల కమిటీ చైర్మన్‌గా అరెకపూడి గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

పద్మావతిరెడ్డి, సభ్యులు ఎమ్మెల్యేలు సునీతాలక్ష్మారెడ్డి, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాగంటి గోపీనాథ్, విజయ రమణారావు, కోరం కనకయ్య, రామ్‌దాస్ మాలోత్, యశస్విని మామిడాల, రాకేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీలు ఎస్.ప్రభాకర్‌రావు, సుంకరి రాజు, టి.రవీందర్‌రావు, వి.యాదవరెడ్డి

**ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ:** చైర్మన్ శంకరయ్య, సభ్యులు ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, వివేకానంద్, వేముల వీరేశం, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, సంజీవరెడ్డి, లక్ష్మీకాంతరావు, కౌసర్‌మొయినొద్దిన్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, శేరి సుభాష్‌రెడ్డి, తాత మధుసూదన్, మీర్జా రియాజుల్ హసన్

### పీఏసీ ఇవ్వకపోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే: హరీశ్‌రావు

ప్రతిపక్షానికి ప్రజా పద్దుల కమిటీ(పీఏసీ) ఇవ్వకుండా అధికార పార్టీ తీసుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని భారాస నేత హరీశ్‌రావు మండిపడ్డారు. ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'చేతిలో రాజ్యాంగం పట్టుకుని రాహుల్‌గాంధీ చెప్పే మాటలన్నీ నీటి మూటలు. కేంద్రంలో ఇదే పీఏసీని కాంగ్రెస్‌కు చెందిన కేసీ వేణుగోపాల్ తీసుకున్నారు. ఇక్కడేమో భారాస నుంచి కాంగ్రెస్‌లో చేరిన అరెకపూడి గాంధీకి ఇచ్చారు. రాహుల్‌కు రాజ్యాంగం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు' అని ధ్వజమెత్తారు.

### ఫిరాయింపు ఎమ్మెల్యేకు పీఏసీ చైర్మన్ పదవా?: కేటీఆర్

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేకు పీఏసీ చైర్మన్ పదవి ఇవ్వడం సిగ్గుచేటని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ 'ఎక్స్' వేదికగా విమర్శించారు. 'పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టు తీర్పు ఇచ్చిన రోజే ఇదేం దుర్మార్గం? ప్రధాన ప్రతిపక్షానికి ఇవ్వాల్సిన పీఏసీ చైర్మన్ హోదాను.. పార్టీ మారిన ఎమ్మెల్యేకు కట్టబెట్టడం ఎక్కడి సంస్కృతి? కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని పూర్తిగా కాలరాస్తోంది. సంప్రదాయాలను మంటగలుపుతోంది. దేశ అత్యున్నత చట్టసభలో ఒక న్యాయం? రాష్ట్ర అత్యున్నత చట్టసభలో మరొక న్యాయమా?' అని ప్రశ్నించారు.

# ఎందుకీ హైడ్రామాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రమంతా భారీ వర్షాలు, వరదలతో అతలాకుతల మవుతుంటే కేసీఆర్ కనీసం ఎందుకు స్పందించడం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు. అందుకే ప్రజలంతా ఆయనకు 'నో ఎంట్రీ'బోర్డు పెట్టేశారని చెప్పారు. దేశం ఫస్ట్.. పార్టీ నెక్స్ట్.. వ్యక్తి లాస్ట్ అనే నినాదంతో పనిచేస్తున్న బీజేపీలో ప్రతిఒక్కరూ చేరాల్సిన అవసరముందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.



**ఉప్పల్ ప్రెస్ క్లబ్లో జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి సోమవారం జరిగిన పూజా కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు సుభాష్ రెడ్డి, రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ రావు లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ ఉత్సవ సమితి సభ్యులు, ఉప్పల్ జర్నలిస్టు ల పాల్గొన్నారు. - ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)**

# తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కృషిచేసిన కవి కాళోజి నారాయణరావు: భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు



**భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):-** భువనగిరి పురపాలక సంఘం యందు శ్రీ కాళోజి నారాయణ రావు జయంతి కార్యక్రమం సందర్భంగా భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు , కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తెలంగాణ కోసం అహర్నిశలు కృషి చేశారని,భాష దినోత్సవం వారి యొక్క జయంతిని మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుతుందని, అందుకు సంతోషదాయమని తెలిపారు. ఇట్టి కార్యక్రమములో మునిసిపల్ కమిషనర్ పి. రామాంజుల రెడ్డి అదికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# గణనాధుని పూజల్లో రహమత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి



**జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 9( వాయిస్ టుడే):** రహమత్ డివిజన్ సంజయ్ నగర్ లో మణికంఠ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెట్టిన వినాయకుడి ప్రత్యేక పూజలో మరియు అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కాలనీవాసులు భక్తులు పాల్గొన్నారు.

# 4 వారాల్లో షెడ్యూలు నిర్ణయించండి

(మొదటి పేజీ తరువాయి)

సమయంలో, అనంతరం కూడా న్యాయవాదులు పలు తీర్పులను ఉదహరించినా వాటిని ఈ తీర్పులో ప్రస్తావించడంలేదని జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి పేర్కొన్నారు. "కేశం మెగాచంద్రసింగ్ కేసులోని వాస్తవాలు ఈ కేసుకు వర్తించేలా ఉన్నారు. అనర్హత పిటిషన్‌లపై స్పీకరు స్పందించనప్పుడు నిర్ణయం తీసుకోవాల్సిందిగా స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేయవచ్చా లేదా అన్నదే ఈ తీర్పు సారాంశం. సహేతుక సమయంలో నిర్ణయం తీసుకోవడం అన్న అంశం న్యాయసమీక్షలకు లోబడి ఉంటుంది. నిర్ణీత కాలంలో అనర్హత పిటిషన్‌లపై తేల్చాలంటూ కోర్టు ఆదేశాలు ఇవ్వజాలదని ఏజీ సహా ప్రతివాదుల తరఫు న్యాయవాదులు చెప్పినదాన్ని అంగీకరిస్తే.... స్పీకర్ నిష్క్రియాపరత్వాన్ని, నిర్ణయం తీసుకోకుండా చేసే జాప్యాన్ని ఈ కోర్టు ఎంత కాలం సహించాలన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది.

### ఇదే ప్రశ్నను మేం ఏజీ ముందుంచితే...

'ఊహాజనిత ప్రశ్నలకు జవాబివ్వడం కష్టం. కోర్టులు అలాంటి స్థితిలోకి వెళ్లరాదు. పిటిషన్లను స్పీకర్ నిర్దిష్ట గడువులోగా పరిష్కరిస్తారు. పిటిషనర్లు అనవసరంగా భయపడి పది రోజుల్లోనే కోర్టుకు వచ్చారు' అని ఆయన సమాధానమిచ్చారు. మరోవైపు 'భారాస తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికైన దానం నాగేందర్ రాజీనామా చేయకుండానే మరో పార్టీ తరఫున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారు. అంతేగాకుండా మూడింట రెండొంతుల భారాస ఎమ్మెల్యేలు తన వెంట వస్తారని ప్రకటించారు. అందువల్ల జాప్యం జరిగితే ప్రజాస్వామ్యానికి మోసం జరుగుతుంది' అని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు తమ వాదనలను కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ వ్యవహారంలో ఏజీ సహా పలువురు న్యాయవాదులు వివిధ తీర్పులను ప్రస్తావించారు. అయితే, ఒక పార్టీ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన వ్యక్తి మరో పార్టీ తరఫున లోక్‌సభ స్థానానికి పోటీ చేసిన పరిస్థితి ఎందులోనూ లేదు. 'నాగేందర్‌ను ఒక్కరోజు ఎమ్మెల్యేగా కొనసాగించినా ప్రజాస్వామ్యానికి మచ్చ. కోర్టు జోక్యం చేసుకోని పరిస్థితుల్లో తప్పుడు సంకేతాలు వెళతారు. ప్రజాస్వామ్యంపై విశ్వాసం పోతుంది. ఇదో గుర్రాల వ్యాపారంగా తయారవుతుంది' అని పిటిషనర్ తరఫు న్యాయవాది మా ఎదుట వాదనలు వినిపించారు. ప్రతి కేసులోనూ భిన్నమైన వాస్తవాలున్నారు. ఇలాంటి ప్రత్యేక పరిస్థితులు ఎదురైన నేపథ్యంలో ఈ అంశాన్ని వదిలివేయరాదన్నది ఈ కోర్టు అభిప్రాయం. పిటిషనర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందిపైనే కోర్టు విచారణ ఆధారపడి ఉంటుంది. కానీ, అసెంబ్లీ కాలపరిమితిపై కాదు. ప్రత్యేక పరిస్థితుల్లో బాధితుల పక్షం నుంచి పరిశీలిస్తూ విషయ తీవ్రతను అర్థం చేసుకోవడానికి కోర్టు ప్రయత్నిస్తుంది" అని జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి గుర్తుచేశారు.

### సుప్రీంకోర్టు తీర్పు చట్టమే.... దానికి కట్టుబడి ఉండాల్సిందే!

న్యాయమూర్తి తన తీర్పును కొనసాగిస్తూ... "కిహోటో హోలోహాన్స్ కేసులో విస్తృత ధర్మాసనం ఇచ్చిన తీర్పు ప్రకారం న్యాయ క్రమశిక్షణను అనుసరించాలని, కేశం మెగాచంద్రసింగ్ కేసులో ముగ్గురు న్యాయమూర్తులు వెలువరించిన తీర్పును కాదని ఏజీ వాదించారు. పలువురు న్యాయవాదులు సైతం వివిధ తీర్పులను ప్రస్తావిస్తూ ఒక్కొక్కరు వారికి అనుకూలంగా ఉన్న ఒక్కో పేరాను ప్రస్తావించారు. అయితే, కోర్టులు తీర్పులను విశ్లేషించజాలవు. చట్టాలను మాత్రమే విశ్లేషిస్తాయి. ఇక్కడ కేశం మెగాచంద్ర సింగ్ కేసులో నిర్దిష్ట గడువులోగా అనర్హత పిటిషన్‌లపై తేల్చాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ఈ కోర్టు విభేదించజాలదు. అధికరణ 141 ప్రకారం సుప్రీంకోర్టు తీర్పు చట్టమే. దానికి కట్టుబడి ఉండాల్సిందే. ఏజీ, ఇతర న్యాయవాదులు ప్రస్తావించిన కిహోటో హోలోహాన్ కేసు ప్రకారం... ఎలాంటి పరిస్థితులు ఎదురైనా అనర్హత పిటిషన్‌లపై నిర్ణయం తీసుకోరాదన్న దానితో మేం ఏకీభవిస్తే, నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్ నిరాకరిస్తే... పార్టీలకు మరో ప్రత్యామ్నాయం ఉండదు. ఇక్కడ ఒక పిటిషన్ ఏప్రిల్‌లో, మరోటి జులైలో దాఖలవగా ఆగస్టు 10న వాదనలు పూర్తయ్యారు. ఇప్పటివరకు అనర్హత పిటిషన్‌లు ఏ దశలో ఉన్నాయో మాకు సమాచారం లేదు. ఈ పరిస్థితుల్లో పిటిషనర్లు ఉపశమనానికి అర్హులేనని ఈ కోర్టు అభిప్రాయపడుతోంది. అందువల్ల స్పీకర్ రాజ్యాంగ హోదా, స్పీకర్ కార్యాలయాల గౌరవాన్ని దృష్టిలో ఉంచుకుని స్పీకర్ కార్యాలయానికి ఆదేశాలిస్తున్నాం. అనర్హత పిటిషన్‌లపై స్పీకర్ విచారణ షెడ్యూలును నాలుగు వారాల్లో రూపొందించడానికి... ఆయా పిటిషన్‌లను తక్షణమే స్పీకర్ ముందుంచాలని స్పీకర్ కార్యాలయ కార్యదర్శికి ఆదేశాలు ఇస్తున్నాం. ఇంతటితో ఈ పిటిషన్‌లపై విచారణను మూసివేస్తున్నాం. ఒకవేళ నాలుగు వారాల్లో షెడ్యూలును సమర్పించని పక్షంలో సుమోటోగా తీసుకుని తిరిగి విచారణ చేపట్టాల్సి ఉంటుంది" అని స్పష్టంచేశారు.

# నేతన్నలకూ రూ.30 కోట్ల రుణమాఫీ

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యేగా గెలిచి సీఎంను అయ్యా.

### అధునాతన పరిశోధనకు అవకాశం..

తెలంగాణలో ఐఐహెచ్‌టీ ఏర్పాటుకు పదేళ్లలో కేంద్రం చర్యలు చేపట్టలేదు. రాష్ట్ర విద్యార్థులు ఐఐహెచ్‌టీలో చేరాలంటే ఏపీ, ఒడిశాకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ఈ అంశం మా దృష్టికి వచ్చిన వెంటనే.. రాష్ట్రానికి ప్రత్యేకంగా ఇన్‌స్టిట్యూట్ ఉండి తీరాలని ప్రధాని, కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లాం. తెలంగాణ విజ్ఞప్తికి కేంద్రం స్పందించి ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. విద్యార్థుల సమయం వృథా కాకూడదని, తెలుగు విశ్వవిద్యాలయంలో తాత్కాలికంగా ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభి స్తున్నాం. వచ్చే ఏడాది ఐఐహెచ్‌టీని స్కిల్ యూనివర్సిటీకి తరలిస్తాం. టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా కోర్సుల్లో భాగంగా ఏటా 60 మందికి ఆవిష్కరణల ప్రోత్సాహానికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తాం. అధునాతన పరిశోధనకు అవకాశాలు కల్పిస్తాం" అని సీఎం వెల్లడించారు.

### రైతన్నలు, నేతన్నలకు ప్రాధాన్యం: తుమ్మల

తెలంగాణలో రైతన్నలు, నేతన్నలకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నామని చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నేతన్నలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యల్ని పరిష్కరించి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. "చేనేత ఉత్పత్తులు ప్రపంచానికి ఎగుమతి కావాలి. అందుకు చర్యలు తీసుకుంటాం. నైపుణ్యం అందించేందుకు ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేశాం. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం" అని తుమ్మల చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చేనేత అభయహస్తం లోగోను ఆవిష్కరించారు. 'నేతన్నకు చేయూత' పథకానికి సంబంధించి రూ.290 కోట్ల బకాయిల చెక్కును చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్‌కు అందజేశారు. చేనేత పొదుపు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కుటుంబ పెద్దను కోల్పోయిన వారికి బీమా చెక్కులు అందించారు. ఐఐటీహెచ్ విద్యార్థులకు నెలకు రూ.2,500 చొప్పున స్కాలర్‌షిప్‌లను సీఎం అందజేశారు. సీఎస్ శాంతికుమారి, ఎమ్మెల్యే మాజిద్‌హుస్సేన్, మేయర్లు విజయలక్ష్మి, సుధారాణి, ఎండీసీ చైర్మన్ అనిల్, ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

### కలెక్షన్‌నే త్యాగమని చెప్పుకొంటున్నారు..

'కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం కొట్లాడారు. కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు మొట్టమొదట కార్యాలయం పెట్టుకోవడానికి స్థలం ఇచ్చింది కూడా ఆయనే. తెలంగాణ రాష్ట్రం వచ్చేవరకూ పదవులు చేపట్టనని 1969లో పదవులకు రాజీనామా చేసిన మహామనిషి ఆయన. అలాంటిది.. నేడేమో కొందరు రాజీనామాలు చేయడం, ఎలక్షన్లు తేవటం, సెలక్షన్ చేయడం, కలెక్షన్ చేసుకోవడం త్యాగమని చెప్పుకొంటున్నారు. ఫాంహౌస్‌లు కట్టుకున్నారు. తెలంగాణ కోసం పదవిని తృణప్రాయంగా వదిలేసిన కొండా లక్ష్మణ్ బాపూజీదే అసలు సిసలైన త్యాగం. ఐఐహెచ్‌టీకి ఆయన పేరు పెట్టాలని నిర్ణయించాం' అని సీఎం తెలిపారు.

# ఖమ్మం వరద బాధితుల సహాయార్థం బోయిన్పల్లి మార్కెట్ యార్డ్ నుండి 13 టన్నుల కూరగాయలు తరలింపు

## సుమారు 3000 కుటుంబాలకు సరిపడ కూరగాయల పంపిణీ చేసిన సెక్రటరీ వెంకన్న



**వాయిస్ టుడే: సెప్టెంబర్ 9 (కంటోన్మెంట్ ప్రతినిధి):** ఖమ్మం వరద బాధితుల సహాయార్థం బోయిన్పల్లి మార్కెట్ యార్డ్ నుండి 13 టన్నుల కూరగాయలను తరలించినట్లు బోయిన్పల్లి మార్కెట్ సెక్రటరీ వెంకన్న తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ఖమ్మం ప్రజలు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. వరద ప్రవాహంలోనే ఉన్న ఖమ్మం ప్రజలకు చేయూత అందించాలని ముఖ్య ఉద్దేశంతో బోయిన్పల్లి మార్కెట్ యార్డ్ తరఫున 13 టన్నుల కూరగాయలను డీసీఎంల ద్వారా తరలించినట్లు తెలిపారు. ఒక్కో బ్యాగులో ఐదు రకాల కూరగాయలను ఉంచినట్లు, దాదాపు 3000 కుటుంబాలకు ఈ కూరగాయల పంపిణీ కార్యక్రమాన్ని చేయనున్నట్లు తెలిపారు. ఇప్పుడిప్పుడే వరద ప్రవాహం తగ్గి కోలుకుంటున్నా ప్రజలకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన బోయిన్పల్లి మార్కెట్ యాడ్ సిబ్బందికి మరియు కమిషన్ ఏజెంట్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

# పేదల ప్రజలకు ముఖ్యమంత్రి సహానిధి ఆడబిడ్డలకు అండదండ: ఎమ్మెల్యే అరికెపూడి



**శేరిలింగంపల్లిబీ సెప్టెంబర్ 9(వాయిస్ టుడే):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 111 మంది లబ్ధిదారులకు రూ.1,11,12,876 కోటి పదకొండు లక్షల పన్నెండు వేల ఎనిమిది వందల డెబ్బై ఆరు వేలను ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపేణా లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆరికేపూడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ సోమవారం మాట్లాడుతూ 111 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు అందచేయడం సంతోషంగా ఉందన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డకు నిలుస్తారని కొనియాడారు. నిరుపేదల బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా, మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పేదింటి వారి ఇండ్ల లో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన ఎమ్మెల్యే గాంధీ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ రెడ్డి, బాలింగ్ గౌతమ్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, అన్వర్ షరీఫ్, గంగాధర్, ప్రసాద్, చంద్రిక ప్రసాద్ గౌడ్, సుప్రజ మరియు లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణేష్ మండపాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు దంపతులు...

**కూకట్ పల్లి :సెప్టెంబర్ 9(వాయిస్ టుడే):** వినాయక నవరాత్రులను పురస్కరించుకొని బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు దంపతులు జనతానగర్, చిత్తారమ్మ నగర్ మార్కెట్ వద్ద శ్రీ వినాయక ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో కొలువైయున్న విఘ్నేశ్వరుని దర్శించుకొని పూజలు నిర్వహించారు... అనంతరం ఆంజనేయనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని... మరియు మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్లో రమేష్ మరియు సురేష్ గార్ల ఆధ్వర్యంలో కొలువైయున్న గణపయ్యలు... చివరగా ప్రగతినగర్ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నెలకొల్పిన లంబోధరుని స్థానిక నాయకులు మరియు భక్తులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి సకల విఘ్నాలు తొలిగించే ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ పూజలు నిర్వహించడం జరిగింది.



# వందమంది ఉపాధ్యాయులను సన్మానం: బండి రమేష్



**కూకట్ పల్లిబీ సెప్టెంబర్ 9(వాయిస్ టుడే):** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో చదువుతూనే సమాజంలో మార్పు సాధ్యమని తల్లిదండ్రుల తర్వాత గురువే స్థానమని అలాగే గురువులను గౌరవించుకోవడం మన సంప్రదాయమని బండి రమేష్ అన్నారు. టీచర్స్ సందర్భంగా పురస్కరించుకుని సోమవారం కూకట్ పల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కూకట్ పల్లి మండల పరిధిలోని 100 ఉపాధ్యాయులను ఎప్పుడు శ్రీకాంత్ పటేల్ ఆధ్వర్యంలో బండి రమేష్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యకు, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం కేటాయించినా రూ.10 కోట్ల నిధుల్లో రెండు కోట్ల 30 లక్షలతో పాఠశాల సౌకర్యాలకు ఏర్పట్ల కోసం కేటాయించాలని తెలిపారు. కూకట్ పల్లి మండల పరిధిలోని పలు స్కూళ్లలో సౌకర్యాలన్నిటిని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే స్పందించి ఆయన ప్రత్యేక నిధులు కేటాయిస్తామని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుష్పా రెడ్డి, సీనియర్ నేత గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మేకల రమేష్, శివ చౌదరి, బచ్చు మల్లీ, అరుణ్, జ్యోతి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల సంక్షేమం కోసం రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్యతో కలసి వెనుకబడిన వర్గాల కోసం పోరాటం చేస్తాం

### సప్పిడి భాస్కర్ ప్రెసిడెంట్ టి పి.సి.సి లేబర్ సెల్ కూకట్ పల్లి నియోజకవర్గం బి. సి. నాయకులు ఎ.శ్రీధర్ గౌడ్



**కూకట్ పల్లిబీ సెప్టెంబర్ 9(వాయిస్ టుడే):** తెలంగాణ రాష్ట్రంలో బిసిల సంక్షేమం కోసం ముందుండి పోరాటం చేస్తున్న జాతీయ బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్య సభ సభ్యులు. ఆర్. కృష్ణయ్యను సప్పిడి భాస్కర్ ప్రెసిడెంట్ టి పి.సి.సి లేబర్ సెల్ కూకట్ పల్లి నియోజకవర్గం బి. సి. నాయకులు ఎ.శ్రీధర్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా సప్పిడి భాస్కర్ మాట్లాడుతూ భారతదేశంలోని వెనుకబడిన తరగతుల వారి సామాజిక రాజకీయ డిమాండ్లు రాజకీయాలలో రిజర్వేషన్లు, మరియు విద్య, ఉపాధి, కోటాలు. రుణాలు, సబ్సిడీలు, ఉపాధి అవకాశాలు, ప్రభుత్వం మరియు ఇతర సంస్థలలో ప్రాతినిధ్యం .ఇప్పటికే ఉన్న విధానాలు మరియు పథకాలు సమర్థవంతంగా వెనుకబడిన తరగతుల సంక్షేమం ద్వారా అమలు చేయడం వంటివి బిసి.జనాభా అంచనా వేయడానికి కుల ఆధారిత జనాభా గణనను నిర్వహించాలి. చట్ట పరమైన హక్కులని సాధించు కోవడానికి అన్ని బి.సి. కుల సంఘాలు మరియు అన్ని రాజకీయ పార్టీల అతీతంగా, బి. సి. నాయకులు అందరు ఐక్యంగా పోరాటం చేసి హక్కులను సాధించుకోవాలని అన్నారు. బి.సిలు వెనుకబడిన తరగతుల హక్కుల కోసం తమ వంతు పోరాడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సప్పిడి వినీత్, బి.చంద్రశేఖర్ ఇతరులు కలిసి వారికి కృతజ్ఞతలు తెలిపారు.









## రాష్ట్ర ఉప ప్రదాన కార్యదర్శిగా రాములు భాద్యతల స్వీకరణ

**హైదరాబాద్:** HUJ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మ న్ కె.శ్రీనివాస్ రెడ్డి కి,మరియు యూనియన్ అధ్య క్షులు విరహత్ అలీ, ప్రదాన కార్యదర్శి రామనారా యణ, కోశాధికారి వెంకట్ రెడ్డి, సీనియర్ సభ్యులు మాజిద్ గారు, JNJHS సొసైటీ అధ్యక్షులు బి.కిరణ్ కుమార్,హైదరాబాదు ప్రెస్ క్లబ్ ప్రదాన కార్యదర్శి రవికాంత్ రెడ్డి, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు యూసఫ్ బాబా, HUj అధ్యక్షులు శిగ శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి షౌకత్,పోటో గ్రాపర్స్, వీడియో జర్నలిస్టుల సంఘం ప్రతినిధులు, నాతోటి జర్నలిస్టు మిత్రులకు నా తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను.రాములు ఒక ప్రకటనలో తెలిపారు.

## బీజేవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం..!



**వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 09 బోడుప్పల్ :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ లోని ద్వారకా నగర్ ఫేస్ -1 నివాసి అయిన రాములు, భార్య లక్ష్మి నిన్న ఉదయాన అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి బీజేవై ఫౌండేషన్ ద్వారా రూ 5000/ అందజేసిన బింగి యోగేష్ యాదవ్.

# రాజయ్య కళ్ళు ఇద్దరి జీవితాల్లో వెలుగు..!



**పెద్దపల్లి జిల్లా: ఆగస్టు. 9 (వాయిస్ టుడే) గోదావరిఖని:** తండ్రి నేత్రాలను దానం చేసిన కుటుంబం అభినందించిన సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు.. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లక్ష్మీపురంకు చెందిన తాటికొండ రాజయ్య(85) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. మృతుని నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపును ప్రసాధించవచ్చని కుటుంబ సభ్యులకు, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బూర్ల శ్రీనివాస్ అవగాహన కల్పించారు. దింతో స్పందించిన కొడుకులు, కోడండ్లు శంకర్-విజయలక్ష్మి, లక్ష్మయ్య-అరుణ, వెంకటేశ్వర్లు-శారద, శ్రీనివాస్-లావణ్య, నరసయ్య-ఉమా, రవీందర్-లత, రాజేంద్రప్రసాద్-సంధ్య, కూతురు అల్లుడు కొలిపాక శ్రీలేఖ-రాజేందర్ స్పందించారు. మృతుని నేత్రాలను దానం చేయడానికి అంగీకారం తెలుపగా, బూర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ సీనియర్ టెక్నీషియన్ సతీష్ సహకారంతో నేత్రాలను సేకరించి, హైదరాబాద్ తరలించారు. నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను, అవగాహన కల్పించిన బూర్ల శ్రీనివాస్, టెక్నీషియన్ సతీష్ ను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణా రెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, కే.ఎస్.వాసు, దేవారెడ్డి, కవిత అనంతరాములు, చందు, రఘుపతి రెడ్డి, బోళ్ల చంద్రశేఖర్, రామన్న తోపాటు రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పి.మల్లికార్జున్, ఎల్లప్ప, కోశాధికారి గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దేవి శ్రవంతి, గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్, జాయింట్ సెక్రటరీ పులిపాక ప్రవీణ్ కుమార్, ట్రెజరర్ గజ్జెటి సత్యనారాయణ, అడ్వకేట్లు సీహెచ్.శైలజ, పెద్దెల్లి ప్రకాష్, నాయకులు మారంగుల రమేష్ తదితరులు అభినందించారు. అనంతరం నేత్రదాత కుటుంబ సభ్యులకు ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ ద్వారా అభినందన పత్రాన్ని అందజేశారు.

# కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరిస్తాం





### ఆస్పత్రి ప్రాథమిక అవసరాలు వెంటనే తీర్చాలి

### మాతా శిశు కేంద్రంలో మరో వంద పడకలు అందుబాటులోకి తేవాలి

### అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు

**కరీంనగర్ సెప్టెంబర్ 09(వాయిస్ టుడే):** కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సమస్యలను తొందరలోనే పరిష్కరిస్తామని బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆస్పత్రిలో ప్రాథమిక అవసరాలను వెంటనే పరిష్కరించాలని, మాతా శిశు కేంద్రంలో మరో వంద పడకలు అందుబాటులోకి తేవాలని జిల్లా అధికారులను ఆదేశించారు.కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి సంఘ సమావేశం సోమవారం ఆసుపత్రి సమావేశ మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో డ్రైనేజీ సమస్యను 15 రోజుల్లోగా పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఆస్పత్రిలో సుమారు 150 ఏసీలు, పరికరాలు అవసరం ఉన్నాయని సూపరింటెండెంట్ కోరగా ఏసీల ఏర్పాటు బాధ్యత తాను చూస్తానని మంత్రి తెలిపారు. ఆస్పత్రిలో అన్ని మందులు అందుబాటులో ఉండే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పాడైపోయిన అంబులెన్స్ ల స్థానంలో రెండు కొత్త అంబులెన్సులు కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలుకు కొన్ని నిధులు ఉన్నాయని ఇంకా రూ.9 లక్షలు అవసరమని సూపరింటెండెంట్ తెలుపగా ఆ నిధులు జిల్లా కలెక్టర్ సమకూర్చాలని మంత్రి ఆదేశించారు. ఆస్పత్రిలో వచ్చే వారికి ఆర్ ఓ వాటర్ అందించాలని తెలిపారు. ఆస్పత్రిలో ఖాళీల వివరాలు సమర్పిస్తే భర్తీ కోసం తగు చర్యలు తీసుకుంటామని వివరించారు. మాతా శిశు కేంద్రంలో మరో వంద పడకలు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఆస్పత్రి అభివృద్ధికి అందరూ కలిసి రావాలని, దాతలు ఎవరైనా ఆస్పత్రి అభివృద్ధికి విరాళాలు ఇవ్వవచ్చని కోరారు. ఈ సమావేశంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పెయి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికే పదవులు వరిస్తాయని రుజువైంది

### చైర్మన్ బీసీ వెల్ఫేర్ గోపి శెట్టి నిరంజన్‌కు శుభాకాంక్షలు తెలిపిన శేరి సతీష్ రెడ్డి



**కూకట్ పల్లిబీసెప్టెంబర్ 9(వాయిస్ టుడే):** తెలంగాణ రాష్ట్ర బ్యాక్వర్డ్ క్లాసెస్ బీసీ వెల్ఫేర్ చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన గోపిశెట్టి నిరంజన్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, సంజీవరావు, రేష్మ, అరవింద్ రెడ్డి, ఫణీంద్ర కుమార్, లుంగీ రాజు, రాజుముదిరాజ్, శేషగిరిరావు, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



**జూబ్లీహిల్స్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి .వి .ఆనంద్ గారికి కలిసి పుష్పగుచ్చం అందించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. - జూబ్లీహిల్స్ 9 సెప్టెంబర్ (వాయిస్ టుడే )**

## విఘ్నేశ్వరుని మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కూకట్‌పల్లి జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



**కూకట్ పల్లి : సెప్టెంబర్ 9(వాయిస్ టుడే):** కూకట్ పల్లి లోని మూసాపేట్ డివిజన్ లో సోమవారం కేపీఎం గ్రౌండ్స్ లో విఘ్నేశ్వరుని పూజ కార్యక్రమములో పాల్గొని కూకట్‌పల్లి జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మరియు బిజెపి సీనియర్ నాయకులు గున్నాల వినోద్ కుమార్ పూజ కార్యక్రమము నిర్వహించారు.అనంతరము కమిటీ సభ్యులు తూము సంతోష్ కుమార్, తూము విజయ్ కుమార్, తూము శశాంక్ కుమార్ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కలిగినీడి ప్రసాద్, అడబాల షణ్ముఖ, పోలిబోయిన శ్రీనివాస్ మరియు పులగం సుబ్బు పాల్గొన్నారు.

## పీసీసీ నూతన అధ్యక్షున్ని కలసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజనాల శ్రీహరి



**వరంగల్ (వాయిస్ టుడే) సెప్టెంబర్ 09:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన పి మహేష్ కుమార్ గౌడ్ ను వరంగల్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాజనాల శ్రీహరి సోమవారం నాడు అయన నివాసం లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా అయన కు శాలువా కప్పి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్ ను పీసీసీ అధ్యక్షులుగా నియమించిన సోనియా గాంధీ రాహుల్ గాంధీకీ రేవంత్ రెడ్డికీ అయన తన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పోలేపాక ప్రసాద్, విజయ్ పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్రను ఖైరతాబాద్ మహా గణేష్ ఉత్సవ కమిటీ ప్రముఖులు కలిశారుహైదరాబాద్ నగరంలోని ఖైరతాబాద్ రైల్వే ట్రాక్ సమీపాన గత 50ఏండ్లకు పైగా వినాయకుడి భారీ విగ్రహాన్ని నెలకొల్పి నవ రాత్రోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. వినాయక నవ రాత్రోత్సవాల సందర్భంగా మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేయాల్సిందిగా కోరుతూ ఉత్సవ కమిటీ ప్రముఖులు సోమవారం రాత్రి ఎంపీ రవిచంద్రను ఆహ్వానించారు. ఎంపీ వద్దిరాజును శాలువాతో సత్కరించి ఆహ్వానం పత్రం అందజేసిన వారిలో విష్ణు పటేల్,రాజకుమార్,నరేందర్, నర్సింగ్, మహేష్, కార్తీక్,వెంకట్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## పవర్ యూత్ అసోసియోషన్ ఆధ్వర్యంలో అన్నదానం ఘనంగా కుంకుమ పూజలు

**వాయిస్ టుడే ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 09:** వినాయక నవరత్రోత్సవాల్లో భాగంగా సోమవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పవర్ యూత్ అసోసియేషన్ వినాయక మంటపం వద్ద గ్రామ పురోహితులు రాచర్ల హనుమానండ్ల శర్మ ఉమా శంకర్ పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుంకుమ పూజా కార్యక్రమం మహిళల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. అనంతరం పెద్ద ఎత్తున పవర్ యూత్ నిర్వాహకులు సుమారు రెండు వేల మంది గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి గుర్రపు రాములు మెలిగి నర్సయ్య , వడ్నాల లక్ష్మన్ బిపేట మల్లేష్ యాదవ్, బీపేట రాజ్ కుమార్, వివిధ పార్టీల నాయకులు వినాయకున్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పవర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు ముద్ర కోల సంతోష్ కోశాధికారి గోలి పెల్లి ప్రవీణ్ రెడ్డి, నేవూరి కళ్యాణ్ రెడ్డి, సడక్ రాజు, ద్యాగం నరేష్, అశోక్, ఎండపల్లి కిరణ్, అల్లం శ్రీకాంత్, వినోద్ ఉడిపి రాజు తదితరులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

### మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు, పుస్తేల సృజన



**వాయిస్ టుడే న్యూస్ చింతలపాలెం ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం చింతలపాలెం మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వారోత్సవాలను సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగానే సెప్టెంబర్ 11న సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల అమరవీరుల స్థూపం నుండి వారోత్సవాల జాత ప్రారంభ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సిపిఐ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం చింతలపాలెం మండల కేంద్రంలో వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరణ చేశారు.అనంతరం మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు సృజన మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చింతలపాలెం గ్రామానికి ప్రత్యేక చరిత్ర ఉందని, ఆనాడు నిజం నిరంకుశ, పాలనకు వ్యతిరేకంగా పోరాడి 8 మంది అమరులైనారని, వారిని స్మరించుకుంటూ మండల కేంద్రంలో జరిగే సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని, సిపిఐ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తెల నారాయణరెడ్డి, మండల కార్యదర్శి చింతిరాల రవి, గ్రామ శాఖ కార్యదర్శి దొంగల అంకరాజు, సిపిఐ మండల నాయకులు చిత్తలూరి వీరబాబు,షేక్ జియాలుద్దీన్,భుక్యా రామారావు, బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలను ఐక్యమత్యంతో సాధించుకుందాం

### భారతీయ కిసాన్ సంగ్ అధ్యక్షులు నిమ్మ నారాయణరెడ్డి



**వాయిస్ టుడే ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 09:** రైతుల సమస్యలను ఐక్యమత్యంతో సాధించుకుందామని భారతీయ కిసాన్ సంగ్ జిల్లా అధ్యక్షులు నిమ్మ నారాయణరెడ్డి, కార్యదర్శి ద్యాప దేవయ్యలు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సద్ది మద్దుల రెడ్డి సంక్షేమ సంఘంలో భారతీయ కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో శ్రీ బలరాముని చిత్రపటానికి పూలమాలలు వేసి బలరాముని పుట్టినరోజు రైతు దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ జిల్లా అధ్యక్షులు నిమ్మ నారాయణరెడ్డి ప్రధాన కార్యదర్శి ధ్యాపదేవేలు మాట్లాడుతూ పార్టీలు వేరైనా మనమంతా రైతులమని రైతుల సంక్షేమం కోసం దేశంలో రాష్ట్రంలో పాటుపడేది కేవలం భారతీయ కిసాన్ సంఘం మాత్రమేనని వారు గుర్తు చేశారు. రైతుల సంక్షేమం కోసం పాటుపడుతున్న భారతీయ కిసాన్ సంగ్ ఎల్లారెడ్డిపేట మం డల సంఘానికి నూతన కార్యవర్గాన్ని త్వరలోనే ఏర్పాటు చేస్తామని వారు ప్రకటిం చారు. ఈ కార్యక్రమంలో రైతు ప్రతినిధులు సద్ది లక్ష్మారెడ్డి, గుండాడి వెంకటరెడ్డి, కొండాపురం శ్రీనివాస్ రెడ్డి, బండారి బాల్ రెడ్డి, ముద్దుల పద్మా రెడ్డి, మద్దుల శ్రీపాల్ రెడ్డి, మద్దుల తిరుపతిరెడ్డి, సాదు సాయి రెడ్డి సాధు రాజిరెడ్డి ముద్దుల లింగారెడ్డి, మాలోత్ సూర్య నాయక్ తదితరులు పాల్గొని బలరాముడికి మొక్కులు చెల్లించుకు న్నారు. రైతు దినోత్సవం శ్రీ బలరాముని పుట్టినరోజు సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ జెండాను ఎగురవేశారు.

## ప్రత్యేక పూజలు అందుకుంటున్న శ్రీరామ్ నగర్ గణేష్



**వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట పట్టణ పరిధిలోని శ్రీరామ్ నగర్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడు విశేష పూజలు అందుకుంటున్నారు. స్థానిక మహిళలు స్వప్న, లలిత, సునిత, ఎస్ స్వప్న గణనాధుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

# వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరస్వామి వారి దేవాలయ విస్తరణ పనులకు శ్రీకారం

**వాయిస్ టుడే రాజన్న సిరిసిల్ల జిల్లా సెప్టెంబర్ 09:** రాజన్న ఆలయ విస్తరణకు శృంగేరి పీఠం శ్రీశ్రీశ్రీ జగద్గురు భారతి తీర్థ మహా స్వాముల వారు,పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధిశేఖర భారతి స్వాముల వారి ఆజ్ఞను కోరిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, సీఎంవో ఓఎస్డి వేముల శ్రీనివాసులు,ఆలయ అధికారులు బృందం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో శృంగేరి వెళ్లిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్,సీఎంవో ఓఎస్డి వేముల శ్రీనివాసులు, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, ఆలయ అధికారుల, అర్చకుల బృందం



**రాష్ట్రంలోనే అతిపెద్ద శైవ ఆలయం**

దక్షిణ కాశీగా పేరుగాంచిన, కోరిన కోర్కెలు తీర్చే శ్రీ రాజరాజేశ్వర స్వామి భక్తులకు స్వామివారి దర్శనం వేగంగా కల్పించేందుకు,ఆలయ విస్తరణ పనులను ప్రారంభించడానికి శృంగేరి పీఠం వారి అనుమతులకై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, సీఎంవో ఓఎస్‌డి వేముల శ్రీనివాసులు, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి బృందం సోమవారం శృంగేరి పీఠం సందర్శించారు. రెండు మసాలా క్రితం ప్రభుత్వ విప్ శృంగేరి పీఠన్ని సందర్శించి ఆలయ విస్తరణ పై చర్చించినపుడు ఆలయా నమూనా తో రావాలని శృంగేరి పీఠాధిపతి తెలుపగా ప్రభుత్వ విప్ బృందం సోమవారం శృంగేరి పీఠం శ్రీశ్రీశ్రీ జగద్గురు భారతి తీర్థ మహా స్వాముల వారికి,పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామివారిని కలిసి వారికి ఆలయ విస్తారణ నమూనాలను చూపెట్టి వారి సూచనలు సలహాల అనుగుణంగా ఆగమ శాస్త్రాన్ని అనుసరించి విస్తరణ చేపట్టడం కోసం ఆజ్ఞను కోరారు.. శృంగేరి పీఠం శ్రీశ్రీశ్రీ జగద్గురు భారతి తీర్థ మహా స్వాముల వారు,పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామివారు పలు సందేహాలకు తగు సూచనలు సలహాలను ఇస్తూ, శుభమని తెలియజేస్తూ ఆలయ విస్తరణకు ముందుకు వెళ్లాలని మౌఖికంగా ఆదేశాలించారు.. త్వరలోనే శ్రీశ్రీశ్రీ జగద్గురులు శ్రీ రాజరాజశ్వర ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ఆలయంలోని ఇతరత్ర అభివృద్ధి పనులకు అక్కడికక్కడే తగు సూచనలు సలహాలు ఇస్తానని పేర్కొన్నారు.. శృంగేరి శ్రీశ్రీశ్రీ జగద్గురులు భారతి తీర్థ స్వామి వారిని శ్రీ రాజరాజశ్వర వారి ఆలయానికి రావలసిందిగా విజ్ఞప్తి చేశారు...

**ఆలయ అభివృద్ధిలో ముందడుగు**

ఒక వైపు ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక శాఖ మంత్రివర్యులు బట్టి విక్రమార్క, మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సహకారంతో రూ. 50 కోట్లు మంజూరు అయ్యాయని, ఇప్పుడు ప్రభుత్వ విప్,అధికారుల బృందం శృంగేరి వెళ్లడంతో ఆలయం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని ప్రజలు, రాజన్న భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**శారద మాత అమ్మవారి దర్శనం**

శృంగేరి పీఠంలోని శ్రీ శారదాంబ అమ్మవారిని ప్రభుత్వ విప్,అధికారుల బృందం వారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం వారికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేశారు... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, సీఎంవో ఓఎస్‌డి వేముల శ్రీనివాసులుతో పాటు ఆలయ ఈ.వో వినోద్ రెడ్డి, దేవాదాయ శాఖ స్థపతి శ్రీ వల్లీనాయకం,శృంగేరి పీఠం తెలంగాణ భాధ్యులు శ్రీ రాధాకృష్ణ , రాజన్న ఆలయ ఈ ఈ రాజేష్, ఆలయ ప్రధాన అర్చకులు నమలికొండ ఉమేష్ శర్మ, చంద్రగిరి శరత్ శర్మ,డి ఈ రఘునందన్, అసిస్టెంట్ స్థపతి గణేష్ ,ఇంజనీర్ అసిస్టెంట్ జి అంజయ్య తదితరులు ఉన్నారు...

## మోకుదెబ్బ రాష్ట్ర, జిల్లా నాయకులను నియమించి సన్మానించిన జాతీయ కమిటీ

### గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ కమిటీ ఖమ్మం జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులుగా గడ్డం వెంకటేష్ గౌడ్



**ముదిగొండ మండలం సెప్టెంబర్ 9 వాయిస్ టుడే:** సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో గౌడజన హక్కుల పోరాట సమితి "మోకుదెబ్బ" జిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరావు గౌడ్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్ జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ధిరాములు గౌడ్,తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ అమరగాని వెంకన్న గౌడ్, జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నర్సింలు గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగుల కిరణ్ కుమార్ గౌడ్ లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో చర్చించి రాష్ట్ర జిల్లా కమిటీలలో నూతనంగా నియమించడం జరిగింది.ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన తొడుపునూరి దానయ్య గౌడ్ ని గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శిగా,మరియు ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన గడ్డం వెంకటేష్ గౌడ్ ని మోకుదెబ్బ ఖమ్మం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా నియమించడం జరిగింది.ఈ నియామకం మళ్ళీ రాష్ట్ర, జిల్లా మహాసభలు నిర్వహించేవరకు కొనసాగడం జరుగుతుంది అన్నారు. పై నాయకులు మాట్లాడుతూ :- నూతనంగా నియమించబడిన నాయకులు గౌడ కులస్తుల, గీత కార్మికుల హక్కుల సాధన కోసం కృషి చేస్తూ గౌడ కులస్తులకు అన్ని రంగాలలో కుల ధమాషా ప్రకారం వాటా కోసం పార్టీలకు అతీతంగా పోరాడాలని, గౌడ సామాజిక వర్గాన్ని ఐక్యం చేయాలని కోరుతూ మీకు రాష్ట్ర జాతీయ కమిటీలు పూర్తి అండదండగ ఉంటుంది అన్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని రాష్ట్ర.. జాతీయ కమిటీల ఆధ్వర్యంలో పూల మాలలతో శాలువాలతో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది.

## అవాలతో కాళోజీ చిత్రాన్ని చిత్రించిన రామకోటి రామరాజు

### తెలుగు భాషా మూల కారకులు కాళోజీ






**వాయిస్ టుడే సెప్టెంబర్ 9 (సిద్దిపేట జిల్లా ప్రతినిధి):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజాకవి, పద్మవిభూషన్ కాళోజీ 110వ జయంతిని పురస్కరించుకుని కాళోజీ నారాయణరావు చిత్రాన్ని అవాలను ఉపయోగించి అత్య అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షుల, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన ప్రజల మనిషి, తన కవిత్వంతో స్వరాష్ట్ర ఆకాంక్షలను రగిలించిన ప్రజాకవి కాళోజీ అన్నారు. అక్షర రూపం దాల్చిన ఓ సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక అంటూ చైతన్యాన్ని చిక్కగా చెప్పిన ప్రజాకవి కాళోజీ అన్నారు. పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది అన్న కాళోజీ మాటలు మర్చిపోలేనివి అన్నారు. తెలుగు భాషా దినోత్సవ మూల కారకులు కాళోజి అన్నారు.

## దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ



**వాయిస్ టుడే న్యూస్ పినపాక/ సెప్టెంబర్ 9:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధిలో గల మల్లెలమడుగు గ్రామ పంచాయతీ లో గత వారం రోజుల కిందట కురిసిన భారీ వర్షాలకి ఇళ్లలోకి నీరు చేరి నష్ట పోయిన 17 భాదిత కుటుంబాలకు, దానధర్మ ట్రస్ట్ వారి యొక్క ఆధ్వర్యంలో గంట రాధక్క చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు నిత్యావసరాల సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంట రాధా అక్క మాట్లాడుతూ వరద బారిన ఎల్లవేళలా మేము ఎప్పుడూ తోడు ఉంటామని రాబోవు రెండు రోజులు కూడా వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరిచ్చిందని కావున అత్యవసర తప్ప బయటికి వెళ్ళకూడదని వాగులు వంకలు దాటకూడదని చిన్నపిల్లలను వీధి స్తంభాల వైపు వెళ్లకుండా చూసుకోవాలని లేకుంటే జరిగే అవకాశం ఉంటుందని అవును తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని వర్షాలకు వరద ప్రభావం ఎక్కువ ఉంటే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు, ఈ కార్యక్రమంలో దానధర్మ ట్రస్ట్ సభ్యులు మరియు గ్రామ యువత పాల్గొన్నారు.

## బీసీ కాలనీలలో ఘనంగా విఘ్నేశ్వర పూజలు



**వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట బీసీ కాలనీలో గణేష్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి.కాలనీ వాసులు నవీన్ గీత దంపతులు వినాయక మండపంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు..ద

## పాదాల వద్ద ఘనంగా గణేష్ ఉత్సవాలు



**వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట పాదాల వద్ద శ్రీ లక్ష్మి గణేష్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.విఘ్నేశ్వరునికి ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు..

వాయిస్ టుడే
జనగొంతుక - మునగేతం
హైదరాబాద్
మంగళవారం, 10 సెప్టెంబర్, 2024

## ప్రజాకవిగా పేరుగాంచిన మహోన్నత వ్యక్తి కాళోజి : ఐటిడిఎ పిఓ రాహుల్



**భద్రాచలం, సెప్టెంబర్ 09 (వాయిస్‌టుడే):** నవ సమాజ నిర్మాణానికి కవిగా తెలంగాణ ప్రజలకు తెలంగాణ భాష యాషను రాబోయే తరానికి తెలియజేస్తూ బ్రిటిష్ వారితో ప్రజలకు జరుగుతున్న సమస్యలను తన కలం ద్వారా ప్రజల యొక్క జీవన విధానాలను తెలియపరిచి ప్రజాకవిగా పేరుగాంచిన మహోన్నత వ్యక్తి కాళోజి నారాయణరావు అని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవనములో ప్రజాకవి కాళోజి నారాయణరావు 111వ జయంతిని పురస్కరించుకొని యూనిట్ అధికారులు విద్యార్థినీ విద్యార్థుల సమక్షంలో కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసే నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ జీవిత చలనశీలి, పుట్టుక చావులే కాకుండా బతుకంతా తెలంగాణ కొరకు పాటుపడిన మహనీయుడు కాళోజీ నారాయణరావు అని, నిజాం ధమననీతికి నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా అతను తన కలమును ఎత్తాడని, అతను స్వాతంత్ర సమరయోధుడు మరియు తెలంగాణ ఉద్యమకారుడు అని తెలంగాణ తొలి పొద్దు కాళోజీ అని అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవకు సంతృప్తి అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి అని అన్యాయాన్ని ఎదిరించిన వాడే నాకు ఆరాధ్యుడు అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజి నారాయణరావు అని అన్నారు. ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా బతకాలని చాటిన మానవతావాది ఆయనని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు తన వంతు కృషి చేశారని అన్నారు. ఇలాంటి గొప్ప వ్యక్తుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కంకణ బద్దులు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఆర్సిఓ గురుకుల నాగార్జున రావు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణమ్మ, ఏసీఎంఓ రమణయ్య పాల్గొన్నారు.

## వరద బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు అమోఘం..

### మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు పలివెల..



**భీమవరం, సెప్టెంబర్ 9 (వాయిస్ టుడే):** భారీ వర్షాలు వరదల కారణంగా ముంపుకు గురై తీవ్ర అవస్థలు పడుతున్న వరద బాధితులను ఆదుకోవడంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషి అమోఘమని మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎం ఎస్ పి) భీమవరం జిల్లా అధ్యక్షులు పలివెల పైడియ్య పేర్కొన్నారు. విజయవాడలో భారీ వర్షాలు కారణంగా ముంపుకు గురైన ప్రాంతాలలో తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధితులకు దగ్గర ఉండి అందిస్తున్న సేవలను పైడియ్యా కొనియాడారు. వరద బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు అందిస్తున్న సేవలను అన్ని వర్గాల ప్రజలు హర్షిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం ప్రాజెక్టులను సరిగ్గా పట్టించుకోకపోవడంతో నేడు విజయవాడలో ఈ దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. విజయవాడలో భారీ వర్షాలతో వరద బాధితులు గా మారిన ప్రతి ఒక్కరు తెలుగుదేశం ప్రభుత్వ కూటమి,అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పార్టీ నాయకులు అందిస్తున్న సేవలను కొనియాడుతున్నారని పేర్కొన్నారు. ఇదే విధంగా ప్రతి ఒక్కరు కూడా తెలుగుదేశం పార్టీ, అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధితులకు అందజేస్తున్న సహాయంలో భాగస్వాములు కావాలని పైడియ్యా పిలుపునిచ్చారు.

## యాదాద్రి నృసింహ స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి



**వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దర్శించుకున్నారు. వేదపండితులు అనిల్ కుమార్ రెడ్డి ఆశీర్వదించారు.అనంతరం ఆలయ ఈఓ భాస్కర్ రావు ఎమ్మెల్యే కు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు



**వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆద్వర్యంలో కాళోజీ నరాయణరావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపాల్ మంజుల, ఎన్ ఎస్ ఎస్ రాంబాబు కలిసి తెలుగు పండిత్ బలరామ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ బోధనా అధ్యాపకులు ఆషాహెల్,రాజు,కృష్ణ,రమేష్, హైమావతి,సుబ్బలక్ష్మి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలో వ్యవసాయ రంగం..

**జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 9 (వాయిస్ టుడే)** దేశంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉందని, వ్యవసాయ రంగానికి తగిన ప్రాధాన్యతను ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుందని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జాతీయ నాయకులు కిచ్చల రంగారెడ్డి విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి జనరల్ బాడీ సమావేశం జంగారెడ్డిగూడెం రోటరీక్లబ్ లో సోమవారం జరిగింది. రైతు జాతీయ నాయకులు అమర వీరుడు రాయల చంద్రశేఖర్ నగర్లో జరిగిన సమావేశానికి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె గౌస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండాను గౌస్ ఎగురవేశారు. రైతు ఉద్యమంలో అమరులైన అమర వీరులను స్మరిస్తూ, సంతాప తీర్మానాన్ని గౌస్ ప్రవేశ పెట్టగా సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది. సభను జాతీయ నాయకులు కెచ్చల రంగారెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ, దేశంలో వ్యవసాయ



రంగం సంక్షోభం ఉన్నదని, వ్యవసాయ రంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వకుండా , కేంద్ర ప్రభుత్వం తగిన బడ్జెట్ కేటాయించడం లేదని, రైతాంగం పండించిన పంటలకు కనీస మద్దతు ధరల చట్టాన్ని చేయాలని విమర్శించారు. అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏఐపీకేఎస్ నాయకత్వాన, రైతాంగ ఉద్యమాన్ని తీవ్ర తరం చేస్తామని, రైతు సంఘంను రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేస్తామని, అందులో భాగంగా నిర్మాణం చేస్తున్నామని రంగారెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ కమిటీని ప్రపాదించగా, ఎస్.కె గౌస్, ఎస్ రామా రావు, జి. ముత్యా లరావు, బి సత్య నారాయణ నలుగురిని ప్రతిపాదించగా, సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. రాష్ట్ర కన్వీనర్గా ఎస్కేగౌస్‌ను ఎన్ను కోవడం జరిగింది.పై ముగ్గురు రాష్ట్ర నాయకులు గా ఎన్నికయ్యారు. గౌస్ తీర్మానాలను ప్రవేశపెట్టగా సభ ఆమోదించింది. సమావేశంలో రాష్ట్ర నాయకులు సిరికొండ రామారావు, గద్దాల ముత్యాలరావు,ఏపీకేఎస్ జిల్లా అధ్యక్షులు కట్టం వీరాస్వామి, అరుణోదయ జిల్లా నాయకులు కట్టం ముత్యాలరావు, మేడేపల్లి సర్పంచ్ ఎస్ రాంబాబు ,నార్లవరం ఎంపీటీసీ కే రత్తమ్మ ,తిరుమల పురం సర్పంచ్ విజయ, నార్లవారం సర్పంచ్ ఏం రంగమ్మ, పి ఓ డబ్ల్యూ డివిజన్ నాయకురాలు ఎస్కే మున్ని, అరుణోదయ కళాకారులు ప్రకాష్, వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక రంగం అభివృద్ధి





### రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

### దక్షిణ భారత రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల మంత్రుల సదస్సులో పాల్గొన్న మంత్రి..

**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 9 (వాయిస్ టుడే ప్రతినిధి):** దక్షిణాది రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం పర్యాటక రంగం అభి వృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, సాంస్కృతిక వారస త్వాన్ని ప్రోత్సహించడం వంటి కీలక ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టిని సారించి సమీక్ష నిర్వహించారని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.సోమవారం కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర షెకావత్ దక్షిణ భారత రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల మంత్రుల సదస్సును బెంగళూరులో పెట్రోలియం మరియు సహజవాయువు,పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేష్ గోపీ సమక్షంలో ప్రారంభించారు. ఈ సదస్సుకు పర్యాటక మంత్రిత్వ శాఖ, దక్షిణ భారత రాష్ట్రాల నుండి పర్యాటక మంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు పాల్గొన్నారు. సమావేశంలో వివిధ పర్యాటక సంబంధిత ప్రాజెక్టులపై దృష్టి సారించారు. దక్షిణాది రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల కింద అన్ని కీలక ప్రాజెక్టులపై సమీక్షించారు. ఈ కార్యక్రమాలు పర్యాటక మౌలిక సదుపా యాలను అభివృద్ధి చేయడం మరియు సాంస్కృతిక వారసత్వా న్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లో పర్యాటక సంబంధిత మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపై దృష్టి సారించడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఈ సమావేశం ఉద్దేశం పర్యాటక పరిశ్రమను గణ నీయంగా ప్రభావితం చేస్తుందన్నారు. దేశీయ అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక రంగ అభివృద్ధి , సాంస్కృతిక వారస త్వాన్ని కాపాడటం మరియు స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.

# విధి నిర్వహణలో అధికారులు నిబద్ధత కలిగి ఉండాలి: కలెక్టర్ పి. ప్రశాంతి




**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 9 (వాయిస్ టుడే ప్రతినిధి):** జిల్లాలోభారీ వర్షాలు నేపథ్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో విధి నిర్వహణ విషయంలో నిబద్ధత కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి విజ్ఞప్తి చేశారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం నుంచి జిల్లా డివిజన్ మండల స్థాయి అధికారులతో అధిక వర్షపాతం నమోదు, ముందస్తు చర్యలు, ఓటర్ల హౌస్ హెూల్డ్ సర్వే, మైనర్ ఇరిగేషన్ చెరువుల నిర్వహణ, స్కూల్స్ శానిటేషన్ నిర్వహణ, ఉపాధి హామీ, రెవెన్యూ అంశాలపై కలెక్టర్ పి ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డిఆర్ఓ జి .నరసింహులు ఇతర అధికారులు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ అధిక వర్షపాతం నమోదు వల్ల గ్రామస్థాయిలో చెరువుల నిర్వహణ పరిస్థితులు గండ్లు పడేందుకు అవకాశం ఉన్న ప్రాంతాల గుర్తింపు నీటి సదుపాయం పై సమగ్ర నివేదికలో అందజేయాలన్నారు. ఇరిగేషన్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలోని చెరువు గట్ల యదార్ధ స్థితి, వాడికి వాటికి చెంది గండ్లు పడే అవకాశం ఉన్నాదా లేదా వంటి అంశాలపై సమగ్ర వివరాలు అందచేయాలని ఆదేశించారు. ప్రతి చెరువు పరిధిలో సాగు భూమి ఆధారంగా వివరాలను సిద్ధం చేయాలన్నారు. అధిక వర్షపాతం వల్ల ముంపు కు గురయ్యే గృహాలు వసతి గృహాలను గుర్తించి అక్కడ వారిని సురక్షిత కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఇప్పటికే మండల స్థాయిలో ఉన్న పునరావాస కేంద్రాలలో సంబంధిత ఏర్పాటులను చేసుకోవాలని మెడికల్ క్యాంపులను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. గోపాలపురం, దేవరపల్లి నల్లజర్ల,సీతానగరం, పెరవలి, నిడదవోలు తదితర మండలాల తాసిల్దారులతో క్షేత్రస్థాయిలోని పరిస్థితులపై కలెక్టర్ ఆరా తీశారు. సంక్షేమ వసతి గృహాలలో ఉన్న విద్యార్థులను తరలించే సమయంలో వేరొక వసతి గృహంలో మాత్రమే పునరావాసం కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో నిరంతరం వర్షాలు కూరవడం వల్ల వివిధ పాఠశాలల ప్రాంగణాలు ముంపుకు గురి అయ్యయాని, వాటిని పంచాయతీ పరిధిలోని శానిటేషన్ సిబ్బంది సేవలు ఉపయోగించుకుని శుభ్రపరచాలన్నారు. ఆమేరకు ఆయా శాఖల అధికారులతో సమన్వయం పై మండల విద్యాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. టాయిలెట్లు, త్రాగునీరు ట్యాంకుల నిర్వహణ పై ఆయా పాఠశాల యాజమాన్యం చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల నమోదు గుర్తింపు విషయంలో జవాబు దారితనంతో వ్యవహరించాలని కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 87.19 శాతం ఇండ్ల సందర్శన పూర్తి అయిందని, రాజమండ్రి రూరల్ 78.20 శాతం మాత్రమే పూర్తి చెయ్యడం పై వివరణ కోరారు. ఓటరు జాబితా లో సరిగ్గా లేని ఫోటోలు, డూప్లికేట్ వోటర్ గుర్తింపు పై బి ఎల్ ఓ వారీగా సమీక్ష చేయాలన్నారు. డూప్లికేట్ ఓటర్ల తొలగింపు సంబంధించి మార్గదర్శకాలు మేరకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. స్కూల్స్ ప్రారంభమైన మొదటి గంటలో ఈ మేరకు పనులను చేపట్టాల్సి ఉందన్నారు.ఉపాధి హామీ సంబంధించి "అకిరా మియావాకీ" మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి కనీసం ప్రతి మండలంలో ఐదు నుంచి పది వరకు ప్రదేశాలను గుర్తించాలన్నారు. కనీసం 25 సెంట్లు స్థలాన్ని ఈ మొక్కలు పెంపకానికి గుర్తించాల్సి ఉందన్నారు. జిల్లా పరిషత్ పాఠశాలల ప్రాంగణాలలో ఇతర ప్రభుత్వ ప్రదేశాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పనులు సాధించేందుకు ప్రతి మండలానికి లక్ష్య నిర్దేశించడం జరుగుతుందని ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకం కింద పని దినాలు కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. వనం మనం కార్యక్రమం బాగా ప్రతి వారం రెండు రోజులు వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాల్సి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొక్కల పెంపకానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న దృష్ట్యా అధికారులు ఆ మేరకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. హార్టికల్చర్ పంటల సాగుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా పెద్ద ఎత్తున ప్రోత్సాహం లభిస్తున్న మేరకు మండల స్థాయిలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాల్సి ఉంటుందన్నారు. ఈ ఏడాది నిర్దేశించిన లక్ష్యాలలో జిల్లాలో 2570 హెక్టార్లలో హార్టికల్చర్ సాగు చేపట్టాల్సి ఉండగా, 540 హెక్టార్ల విస్తీర్ణం లో రైతులను గుర్తించడం జరిగిందన్నారు. మిగిలిన లక్ష్యాలను కూడా సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయాలన్నారు ఆయిల్ పామ్ సాగు పై దృష్టి పెట్టాలని, తద్వారా విదేశాల నుంచి దిగుమతి తగ్గించుకునే అవకాశం ఉందని తెలిపారు. రైతులతో చర్చించి హార్టికల్చర్ సాగు విస్తీర్ణం చేసేలాగా చొరవ తీసుకోవాలన్నారు. రెవిన్యూ సంబంధ అంశాలపై సమీక్ష చేస్తూ మ్యూటేషన్స్ , భూముల కన్వర్షన్ విషయంలో మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలన్నారు.

## ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్




**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 9 2024 (వాయిస్ టుడే):** బెల్లంపల్లి బ్రహ్మకుమారీస్ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ ఈశ్వరీయ జెండా ఊపి కార్యక్రమం ప్రారంభించారు. ఈ ప్రాజెక్ట్ కరీంనగర్ జోన్ ఇంచార్జి బ్రహ్మకుమారీ మనీషా మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా, డ్రగ్స్ బారిన పడకుండా కౌన్సిలింగ్ చిత్ర ప్రదర్శిని ద్వారా మార్గదర్శనం ఉంటుందని తెలిపారు. ఈరోజు బెల్లంపల్లి పట్టణంలోని పాలిటెక్నిక్, బ్రాంచి బజార్ ఏరియా హై స్కూల్, సెయింట్ ఆంటోనీ హై స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలుర గురుకుల పాఠశాల హై స్కూల్ విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం ఉంటుందని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, రూరల్ సీఐ అఫ్జలుద్దీన్, వన్ టౌన్ సీఐ దేవయ్య, త్రీ టౌన్ ఎస్సై పాల్గొని శాఖ నిర్వాహకులు పద్మ, కైవల్యలకు కృతజ్ఞతలు తెలియ చేశారు.

## ఏటీఎం మోసగాడు అరెస్ట్..




**కైకలూరు, సెప్టెంబర్ 9 (వాయిస్ టుడే):** ఏటీఎం కేంద్రాల వద్ద వృద్ధులను, చదువురాని వారిని దృష్టిని మరలించి సుమారు 60 మందిని మోసం చేసి బ్యాంక్ అకౌంట్ లో నగదు దొంగతనం చేసిన కేసులో నిందుతుడిని కైకలూరు పోలీసులు అరెస్టు చేశారు. చెడు వ్యసనాలకు బానిస అయ్యి సుమారు 60 కేసుల్లో నిందితుడైన సురేంద్ర కుమార్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఏటీఎంలో నగదు తీసుకునేటప్పుడు అపరిచితులను నమ్మవద్దని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం, 10 సెప్టెంబర్, 2024

# సుబేదారిలో నకిలీ విలేఖరుల అరెస్టు..

## విలేఖరులం అంటు టిప్పర్ వ్యాపారి వద్ద డబ్బులు డిమాండ్

**వాయిస్ టుడే, హనుమకొండ:** తాము విలేఖరులం అని చెప్పి తమకు డబ్బులు ఇవ్వాలని లేదంటే చంపుతామని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసి పోలీసులకు చిక్కిన ఘటన సోమవారం సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సుబేదారి సిఐ సత్యనారాయణ రెడ్డి తెలిపిన వివరాలప్రకారం హంటర్ రోడ్ న్యూ శాయంపేట కి చెందిన వంగ సాయికృష్ణ ఎంసిఎ చదువుకొని ప్రస్తుతం బెంగళూరు లో హ్యాండ్ డిజిటల్ అనే కంపెనీలో వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా సాఫ్టువేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఇతని ఎంసిఎ క్లాస్ మేట్స్ అయినా గుండాల గణేష్, మహేష్, సందీప్ లు ఆదివారం వీకెండ్ కావడం తో వీరందరూ కలిసి సాయంత్రం ఏడుగంటల సమయంలో న్యూ శాయింపేట శివారులో గల రైల్వే ట్రాక్ ప్రక్కన కూర్చుని మద్యం సేవిస్తుండగా వీరి ముందు నుండి టిప్పర్ వెహికల్స్ వెళ తుండగా వీరందరు కలిసి ఒంటరిగా వస్తున్న టిప్పర్ ఆపి దాని డ్రైవర్ తో మేము ప్రెస్ రిపోర్టర్ లం మరియు హ్యూమన్ రైట్స్ ఆఫీసర్ల మని చెప్పి ఇంత రాత్రి ఏమి తీసుకపోతున్నారు అని బెదిరించి డ్రైవర్ వద్ద ఉన్న డబ్బులు



ఇవ్వమని బెదిరించగా అతను ఇవ్వకపోవడంతో అతని జేబులో 400రూపాయలు మాత్రమే ఉండడంతో బలవంతంగా తీసుకొని ఇంకా డబ్బులు ఇవ్వకపోతే నిన్ను ఇక్కడే చంపుతామని బెదిరించి తన ఫోన్లో ఉన్న ఫోన్ పే లో ఉన్న 1500రూపాయలు సాయికృష్ణ ఫోన్ పే ట్రాన్ఫర్ చేయించుకున్నాడు. ఇంకా వారి ఓనర్ ని కూడా బెదిరిస్తే ఎక్కువ డబ్బులు ఇస్తాడని.. వాటితో జల్సాలు చేయవచ్చని అనుకొని టిప్పర్ డ్రైవర్ ని టిప్పర్ లో ఎక్కించుకొని వంగ సాయికృష్ణ టిప్పర్ ని నడుపుకుంటూ వారి డంపింగ్ యార్డ్ వద్దకు వెళ్లి అక్కడ ఉన్న వారి సూపర్వైజర్ తో మేము రిపోర్టర్లను మీరు ఎలాంటి పర్మిషన్ లేకుండా టిప్పర్లు నడుపుతున్నారు మాకు కొంత డబ్బులు ఇవ్వండి లేకుంటే మిమ్మల్ని చంపుతామని బెదిరించగా తన వద్ద డబ్బులు లేవు అని చెప్పడంతో అతనితో తన యజమాని అయినా నెమరిగొమ్ముల సురేష్ రావు కి ఫోన్ చేయించి మేము రిపోర్టర్లము, హ్యూమన్ రైట్స్ ఆఫీసర్లము మీ టిప్పర్లను పట్టుకున్నాము, మీరు మాకు డబ్బులు ఇస్తే వదిలిపెడతాం అని బెదిరించగా మీరు దంపు యార్డ్ వద్దనే ఉండండి మేము డబ్బులు తీసుకొని వస్తాము అని చెప్పి కొద్దిసేపటికే నెమరిగొమ్ముల సురేష్ రావు కొంతమందితో కలిసి అక్కడికి చేరుకోగా అక్కడ ఉన్న నలుగురు వంగ సాయి కృష్ణ, గుండాల సందీప్, కోడం గణేష్, పెద్దూరు మహేష్ లు అక్కడ నుండి పారిపోవడంతో ఇచ్చిన నెమరి గొమ్ముల సురేష్ రావు ఫిర్యాదు మేరకు సుబేదారి ఎస్ఐ ఎండి గాలిబ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితులను పట్టుకొని రిమాండ్ కి తరలించినట్టు తెలిపారు.

# కాళోజీ రచనలు భావితరాలకు స్ఫూర్తిదాయకం: కలెక్టర్

## తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక దినోత్సవంగా కాళోజీ జన్మదినం: కుడా చైర్మన్ ఇనుగాల

**వాయిస్ టుడే, హనుమకొండ:** కాళోజీ నారాయణరావు రచనలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు. సెప్టెంబరు 9 సోమవారం కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని నక్కలగుట్ట కాళోజీ సెంటర్ వద్ద ఆయన విగ్రహానికి కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాకవి కాళోజీ నారాయణరావు రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిన కాళోజీ చిరస్మరణీయులని అన్నారు. కాళోజి రచనలు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తాయని అన్నారు. కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర భాషా సాస్కృతిక దినోత్సవంగా ప్రకటించడం జరిగిందని, మహనీయులు శ్రీకాళోజీనారాయణ రావు జ్ఞాపకంగా వారి జయంతిని భాషా సాస్కృతిక దినోత్సవంగా ప్రకటించడం వారికి సముచిత స్థానంకల్పించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అక్షరం ద్వారా లక్షల మందిని కదిలింప చేయవచ్చనే ఆయన ఆలోచనను నేటితరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ సమాజానికి సంబంధించిన ఏ సమస్యకైనా స్పందించి సగటు మనిషితరపున నిలబడి



నేనున్నానని ధైర్యం చెప్పిన ఒక ఆత్మవిశ్వాసం, ఒక ఆత్మగౌరవం. ఏ ఆలోచనధోరణికి చెందినమనిషైనా గౌరవించిన ఆరుద్కైన వ్యక్తి కాళోజీ నారాయణరావు అని, అచ్చమైన మనిషికి నిర్వచనం కాళోజీ నారాయణరావు అని.. వారి కవితలు సగటు మనిషిని అన్యాయంపై పోరాడేలా చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వరదలతో నష్టపోయిన ప్రతి కుటుంబానికీ రూ.16,500

**మృతుల కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు, రూ.5 లక్షలు**

**ముంపునకు గురైన ప్రతి ఎకరాకూ రూ.10 వేలు**

**డాక్యుమెంట్ల దరఖాస్తుల స్వీకరణకు ఠాణాల్లో కౌంటర్లు**

**ఉన్నత స్థాయి సమీక్షలో మంత్రి పొంగులేటి**

**చివరి బాధితుడికీ సాయం అందిస్తామని వెల్లడి**

**హైదరాబాద్:** భారీ వర్షాలు, వరదలతో రాష్ట్రానికి తీవ్ర నష్టం వాటిల్లిందని.. అయినా ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం చివరి బాధితుడి వరకూ సాయం అందిస్తుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర-సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు. వర్షాలతో నష్టపోయిన ప్రతి కుటుంబానికి రూ.16,500 చొప్పున సాయం అందిస్తామన్నారు. భారీ వర్షాలు, వరదలపై సోమవారం సచివాలయంలో ఆయన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, విపత్తు నిర్వహణ శాఖ ముఖ్య కార్యదర్శి అరవింద్‌కుమార్‌తోపాటు మున్సిపల్, వ్యవసాయ, పంచాయతీరాజ్, విద్యుత్, విద్య, రోడ్లు, హౌసింగ్, నీటిపారుదల శాఖల ముఖ్య అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "వర్షాలు, వరదలతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. అన్ని జిల్లాలను ప్రభావిత జిల్లాలుగా ప్రకటించాం. నష్టాన్ని సంబంధిత శాఖలు పక్కాగా అంచనా వేయాలి. ఒక్కో శాఖ పరిధిలో ఎంత నష్టం జరిగింది. ఎన్ని నిధులు కావాలి అనేదానిపై పూర్తి స్థాయిలో నివేదిక రూపొందించాలి. కేంద్రానికి పంపాల్సిన నివేదికలో పొందుపర్చాల్సిన అంశాలను క్షుణ్నంగా పరిశీలించాలి. వరద ప్రభావిత



ప్రాంతాల్లో బాధితులకు యుద్ధప్రాతిపదికన సాయం అందించాలి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 33 మంది మృతి చెందారని అధికారులు తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయంతోపాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని అందజేయాలి. పాక్షికంగా, పూర్తిగా కూలిపోయిన ఇళ్లను గుర్తించి బాధితులకు ఉచితంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించాం.

**నేరుగా బాధితుల ఖాతాల్లో జమ..**

వర్షాలతో నష్టపోయిన ప్రతి కుటుంబానికి రూ.16,500 చొప్పున అందిస్తాం. ఎలాంటి అవినీతి, అక్రమాలకు ఆస్కారం లేకుండా వరద సాయాన్ని బాధితుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తాం. వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి పర్యటించినప్పుడు ప్రతి కుటుంబానికి రూ.10 వేల సాయం అందిస్తామని ప్రకటించారు. అయితే, జరిగిన నష్టాన్ని చూసి మానవతా దృక్పథంతో ఆ సాయాన్ని రూ.16,500కి పెంచాం. వెంటనే ఈ సాయం అందేలా చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనా ప్రకారం లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. ముంపునకు గురైన ప్రతి ఎకరానికి రూ.10 వేల సాయం అందేలా చర్యలు తీసుకుంటాం.

**2 లక్షల మందిపై వరద ప్రభావం**

రాష్ట్రంలో 358 గ్రామాలు వరద ముంపునకు గురికాగా.. దాదాపు 2 లక్షల మంది ప్రభావితులయ్యారు. బాధితుల కోసం 158 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశాం. ముందస్తు చర్యలతో 2,454 మందిని రక్షించాం. 13,494 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాం. రోడ్లు-భవనాలు, పంచాయతీరాజ్ శాఖల పరిధిలో దెబ్బతిన్న రోడ్లు, నీటిపారుదల శాఖ పరిధిలోని ప్రాజెక్టులకు శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలి. అంగన్‌వాడీ, ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు, హెల్త్ సెంటర్లు పాక్షికంగా, పూర్తిగా దెబ్బతిన్న వివరాలను అధికారులు 24 గంటల్లో సచివాలయంలోని ఆయా విభాగాలకు పంపాలి.

**ప్రత్యేక కౌంటర్లు**

వరదలకు చాలా ఇళ్లలోకి నీరు చేరి భూ, ఆస్తి పత్రాలు, ఆధార్, రేషన్ కార్డులతోపాటు విలువైన అనేక పత్రాలు తడిసి పోవడం, కొట్టుకుపోవడం చోటుచేసుకున్నాయి. బాధితుల కోసం స్థానిక పోలీస్‌స్టేషన్లలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశాం. అక్కడ దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి నకలు(డూప్లికేట్) పత్రాలను అందజేస్తాం. తడిసిన ధాన్యాన్ని పౌర సరఫరాల సంస్థ ద్వారా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తాం. గనులు, ఖనిజాల క్వారీలను నిర్వహించే రెండు ఏజెన్సీలు 18 లక్షల క్యూబిక్ మీటర్ల వ్యర్థాలను ప్రభుత్వ భూముల్లో పోయడం వల్ల సూర్యాపేట, పాలేరులలో భారీగా నష్టం వాటిల్లింది. ఈ నష్టాన్ని వారి నుంచే వసూలు చేయాలి" అని మంత్రి ఆదేశించారు.

# చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ప్రధాని జాతికి అంకితం చేస్తారు

**అనుసంధాన రోడ్లను అభివృద్ధి చేయండి**

**సీఎంకు కిషన్‌రెడ్డి లేఖ**

**హైదరాబాద్:** హైదరాబాద్ సమీపంలో రూ.715 కోట్లతో నిర్మిస్తున్న చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్రమోదీ వస్తారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. నిర్మాణం దాదాపు పూర్తయిందని, త్వరలో టెర్మినల్‌ను జాతికి అంకితం చేసేందుకు రావడానికి ప్రధాని అంగీకరించారని వివరించారు. ఈ నేపథ్యంలో అనుసంధాన రహదారుల పనులను వెంటనే పూర్తి చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి లేఖరాశారు. రైల్వే టెర్మినల్ చేరుకునేందుకు ఎఫ్‌సీఐ గిడ్డంగి వైపు నుంచి ప్రయాణికుల రాకపోకల కోసం 100 అడుగుల రోడ్డు నిర్మాణం అవసరముందన్నారు. ఉత్తరం వైపు (భరత్‌నగర్) 80 అడుగుల మార్గం, మహాలక్ష్మినగర్ వైపు మరో 80 అడుగుల రోడ్డు అవసరం అవుతుందని లేఖలో పేర్కొన్నారు. ఇండస్ట్రియల్ షెడ్స్ ముందున్న రహదారిని విస్తరించాల్సిన అవసరం ఉందని, ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకుని ఈ పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయించాలని కోరారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు ప్రయాణికులు వచ్చి, పోయే మార్గాలు చాలా ఇరుకుగా ఉండడం వల్ల తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయని, వాటిని విస్తరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. కొత్త రైల్వే లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్, లైన్ల విద్యుదీకరణ పనులు, 40కి పైగా స్టేషన్ల అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.

**చట్టబద్ధత లేని హైడ్రా: లక్ష్మణ్**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, హామీల విషయంలో వైఫల్యాల నుంచి పక్కదారి పట్టించేందుకే హైడ్రా పేరుతో చర్చకు ప్రభుత్వం తెరతీసిందని భాజపా ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్ విమర్శించారు. హైడ్రా అధికారాలు, విధులు, పరిధికి సంబంధించి చట్టబద్ధత కల్పించకుండా కేవలం జీఓ 99 ఆధారంగా చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నా, గురుకులాల్లో విద్యార్థులు మరణించినా పట్టించుకోలేదన్నారు. రుణమాఫీ కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్రంలో టీచర్ల కొరత కారణంగా 1800 స్కూళ్లు మూతపడ్డాయని పేర్కొన్నారు.

## ఘనంగా గణనాథుని నిమర్జనం..!



**వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 09 ఘట్కేసర్:** పోచారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డాక్టర్ ప్రకాష్ రావు నగర్ పదవ వార్డ్ కాలనీలో మూడవరోజు ఆటపాటల నడుమ భక్తిశ్రద్ధలతో గణేష్ నిమర్జన కార్యక్రమం కమిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సెక్రటరీ రఘు, జాయింట్ సెక్రెటరీ సురేందర్ రావు, ట్రెజరర్ సూర్యకాంతరెడ్డి, కాలనీ కమిటీ సభ్యులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తపల్లి నరేష్ జ్ఞాపకార్ధం అన్నదానం



**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 9 2024(వాయిస్ టుడే):** గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రాంనగర్ బస్తీలోని వినాయక మండపం వద్ద కొత్తపల్లి నరేష్ జ్ఞాపకార్థం వారి సోదరుడు శ్యామ్ అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ దేవయ్య పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు.

## నీటి పారుదల శాఖలో పదోన్నతులకు కసరత్తు

### వారంలో ప్రక్రియ పూర్తికి మంత్రి ఆదేశాలు



**హైదరాబాద్:** నీటి పారుదల శాఖలో ఇంజినీర్ల సీనియారిటీ జాబితా రూపకల్పన, పదోన్నతులకు ముమ్మర కసరత్తు జరుగుతోంది. సీనియారిటీ జాబితా సిద్ధమవగానే ఈఎన్సీలు, సీఈలు, ఎస్ఈలను పదోన్నతులపై నియమించనున్నారు. వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవ్వాలని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సోమవారం అధికారులను మరోమారు ఆదేశించారు. ఆ శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్‌పాటిల్, ఈఎన్సీ అనిల్‌కుమార్‌తో ఇటీవల ఓ కమిటీ ఏర్పాటు చేశారు. వీరితో మంత్రి తాజాగా సమావేశం నిర్వహించారు. కమిటీ సభ్యులు సిద్ధం చేసిన ప్రాథమిక నివేదిక ఆధారంగా.. పదోన్నతుల కల్పనకు సంబంధించిన దస్త్రం ఇప్పటికే ఆర్థిక శాఖకు వెళ్లినట్లు తెలిసింది. నీటి పారుదల శాఖలో ఈఎన్సీ(జనరల్), ఈఎన్సీ(రామగుండం), ఈఎన్సీ(ఓ అండ్ ఎం) స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఈఎన్సీ(ఓ అండ్ ఎం) స్థానంలో ఉన్న నాగేంద్రరావు సర్వీసును ఇటీవలనే పొడిగించారు. అదనంగా ఓ సూపర్ న్యూమరరీ పోస్టును కూడా భర్తీ చేయాలన్న ప్రతిపాదన ఉన్నట్లు తెలిసింది. రాష్ట్రంలో 29 సీఈ పోస్టులు ఉన్నాయి. వాటిలోని 16 పోస్టుల్లో మాత్రమే పూర్తిస్థాయి సీఈలు కొనసాగుతున్నారు. మిగిలిన స్థానాల్లో ఇన్‌ఛార్జులు ఉన్నారు. ఎస్ఈలకు పదోన్నతులు కల్పించి ఇన్‌ఛార్జుల స్థానంలో పూర్తిస్థాయి సీఈలను నియమిస్తారు. మరోవైపు ఇటీవల కొత్తగా శాఖలో చేరిన 687 మంది ఏఈలకు వారం రోజుల్లో పోస్టింగులు ఇచ్చేందుకు కార్యాచరణ చేపట్టారు.

## తెలంగాణకు కేంద్ర నిధులు పెరగాలి

**16వ ఆర్థిక సంఘానికి పార్టీలు, సంఘాల విన్నపాలు**

**ఎత్తిపోతలు, భగీరథకే రూ.60 వేల కోట్లివ్వాలి: భారాస**



**హైదరాబాద్:** అధిక తలసరి ఆదాయంతో అభివృద్ధి పథంలో సాగుతున్న తెలంగాణకు నిధుల కేటాయింపుల్లో ప్రాధాన్యమిచ్చేలా కేంద్రానికి సిఫార్సు చేయాలని 16వ ఆర్థిక సంఘానికి అన్ని రాజకీయపార్టీలు, సంఘాలు, స్థానిక సంస్థలు, పరిశ్రమల ప్రతినిధులు విన్నవించారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ అభివృద్ధిలో ముందున్న రాష్ట్రాలకు నిధులను తగ్గించి వెనకబడిన రాష్ట్రాలకు అధిక కేటాయింపులు చేసే విధానాలను పాటించడం వల్ల తెలంగాణకు నష్టం జరుగుతున్నట్లు వారు వివరించారు. అభివృద్ధిలో పోటీపడేలా రాష్ట్రాలకు కేంద్రం నుంచి నిధుల కేటాయింపు విధానం ఉండాలని వారు సూచించారు. రాష్ట్రంలో రెండు రోజులపాటు జరగనున్న ఆర్థిక సంఘం సమావేశాలు సోమవారం హైదరాబాద్ ప్రజాభవన్‌లో సంఘం ఛైర్మన్ అరవింద్ పన్‌గఢియా అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. సంఘం సభ్యులు అజయ్ నారాయణ్, జార్జ్ మాథ్యూ, మనోజ్ పాండా, సౌమ్య కాంతి ఘోష్, సంఘం కార్యదర్శి రిత్విక్ పాండేలు మున్సిపల్ కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీల మేయర్లు, ఛైర్మన్లు, మాజీ సర్పంచులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, రాష్ట్ర ఆర్థిక సంఘం, ఫిక్కీ, సీఐఐ ప్రతినిధులతో సమావేశమయ్యారు. స్థానిక సంస్థలకు సుస్థిర లక్ష్యాలను నిర్ణయించినట్లు రాష్ట్ర ఆర్థిక సంఘం వివరించింది. నాణ్యమైన విద్య, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, హరిత ఇంధనం ఉత్పత్తి, వినియోగం పెంపు వంటి పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. సాయంత్రం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు. చివరలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఐటీ, పరిశ్రమల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణభాస్కర్, పలు శాఖల అధిపతులతో సంఘం చర్చించింది. కాంగ్రెస్ తరఫున సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి, భాజపా నుంచి ఈటల రాజేందర్, కాసం వెంకటేశ్వర్లు, ప్రకాశ్‌రెడ్డి, భారాస తరఫున హరీశ్‌రావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, వివేకానంద్, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఒవైసీ, సయ్యద్ అమీన్‌జాఫ్రీ, బలాలా, సీపీఎం తరఫున నంద్యాల నరసింహారెడ్డి, తెదేపా నుంచి సామ భూపాల్‌రెడ్డి, ఎన్.దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.